

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## తెలంగాణ అస్తిత్వాన్ని తెలిపే..
# పూలపండుగ బతుకమ్మ

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసే పువ్వుల పండుగ బతుకమ్మ అని ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగర ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన బతుకమ్మ పండుగ సంబరాలకు ఎమ్మెల్యే, నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ పర్నికా రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని, రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎమ్సెస్సి ఎంట్రెన్స్ టెస్ట్ టెస్ట్‌లో టాప్ రెండు ర్యాంకులు సాధించిన ఘనత ఉందన్నారు. వచ్చాయని ప్రిన్సిపాల్ చెప్పగానే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఐదు అదనపు తరగతి గదులను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కుటుంబంతో ఆనందంగా బతుకమ్మ పండుగ జరుపుకోవాలని, సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నారాయణ పేట ఎమ్మెల్యే డాక్టర్ పర్నికా రెడ్డి మాట్లాడుతూ బాగా చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం వారం రోజుల పాటు జరిగిన ఓరియంటేషన్ శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జాజి మొగ్గ నర్సింహులు, ఖాజా పాషా, ఉమర్, ఎన్ఎస్యుఐ నరేష్, ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేష్, ముకుందం రమేష్ లీడర్ రఘు, అర్షద్ , శ్యాం, అలీం, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, అమినా ముంతాజ్ పాల్గొన్నారు.





● **అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే:** మహబూబ్‌నగర్ నగరంలోని అప్పన్నపల్లి మూడవ వార్డులో 10 లక్షల రూపాయల జనరల్ ఫండ్‌తో

2లో

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**- ఎమ్మెల్యే చిట్టెం పర్నికరెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** బతుకమ్మ తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికరెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బతుకమ్మను ఎత్తుకుని విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, కాలేజీ ప్రిన్సిపల్ వసంత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరవాళ్ళు తొక్కుతున్న కృష్ణమ్మ

- ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం
- 31 గేట్లు తెరిచి రెండు లక్షల 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువన శ్రీశైలం ప్రాజెక్టుకు విడుదల



**ధరూర్ మేజర్ న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుకుంటూ జూరాల ప్రాజెక్టుకు అతి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది. అంతే మొత్తంలో దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి 2,39,000 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుతున్నది. 31గేట్లు తెరిచి దిగువకు రెండు లక్షల 14,582 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి కోసం 28,734 క్యూసెక్కుల నీటిని, నెట్టెంపాడు రిజర్వాయర్కు 750 క్యూసెక్కుల నీటిని బీమా లిఫ్టు 1 కు 650 క్యూసెక్కుల నీటిని, ఆవిరి రూపంలో 68 క్యూసెక్కుల నీటిని ఎడమ కాలువ ద్వారా1030 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వ ద్వారా 580 క్యూసెక్కుల నీటిని, మొత్తం 2,46,394 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 టిఎంసీలు కాగా ప్రస్తుత నీటిమట్టం 8,415 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు తెలిపారు.

## బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే
# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై చర్చకు రండి

- ఓట్ల కోసం.. 2023 సెప్టెంబర్‌లో మోటర్లు ప్రారంభించామని చెప్పింది నిజం కాదా..?
- రూ : 27.360 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేని గత బీఆర్ఎస్ పాలకులు
- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్టేజి 1. 2. 3 ప్రకారం పనులను గుర్తించి చేపడుతున్నాం
- కమిషన్ల కోసమే రూ : 6868 కోట్ల తోనార్లాపూర్ ఏదుల. వట్టెం. కరివేన రిజర్వాయర్ల నిర్మాణాలు
- గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన గొలుసుకట్టు ప్రాజెక్టుల వల్లే నేడు సాగునీరు అందిస్తున్నాం
- పాలమూరు రంగారెడ్డి పై సాంకేతిక అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు
- పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుపై చర్చకు సవాలు విసిరిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ నేతలకు దమ్ముంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం వారు చేపట్టిన పనులపై చర్చకు రావాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆ పార్టీ నేతలకు సవాలు విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునేందుకు 2023 సెప్టెంబర్‌లో పాలమూరు రంగారెడ్డి మోటర్లు ప్రారంభించామని చెప్పింది నిజం కాదా ..? అని ఆయన ప్రశ్నించారు. రూ: 27.360 కోట్ల ఖర్చుచేసి ఒక్క ఎకరాకు అయిన సాగునీరు ఇచ్చారా అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల్లోని పనులను స్టేజ్ 1.2 .3 ప్రకారం గుర్తించి చేపడుతున్నామని మేఘారెడ్డి పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో బిఅర్ఎస్ నాయకులకు సాంకేతికపరమైన అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని వనపర్తిశాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విమర్శించారు శనివారం హైదరాబాద్ గాంధీ భవన్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిందని 16-9-23 రోజున మోటర్లు ప్రారంభించామని ప్రజలంతా చెంబులు

మిగతా 2లో

## పూలపండుగ బతుకమ్మ

(మొదటిపేజీ తరువాయి)



సిసి రోడ్ నిర్మాణపు పనులు, స్థానిక ఎంప్లాయిస్ కాలనీ లో 22 లక్షల రూపాయల మూడా నిధులతో మహిళా సంఘాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఎన్ఎం శ్రీనివాసరెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అమెరికాలో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన స్థానిక మహమ్మద్ నిజాముద్దీన్ కుటుంబ సభ్యులను ఎంపీ డీకే అరుణతో కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి అన్ని రకాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. స్థానిక క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అవార్డు గ్రహీతలకు పురస్కారాలు అందజేశారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలపాలని విద్యాసంస్థల యజమానులు, ఉపాధ్యాయులకు సూచించారు.

## పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పై చర్చకు రండి

(మొదటిపేజీ తరువాయి)

బిందెలు బకెట్లతో ఈ నీటిని తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేసుకోవాలని సూచించిన నాయకుల హెలికాప్టర్ హైదరాబాద్ చేరక ముందే మోటర్ బందు పెట్టారని ఆయన అన్నారు పాలమూరు రంగారెడ్డి నిర్మాణ విషయంలో పలుమార్లు చర్చకు రావాలని సవాలు విసిరిన నేటికి మాజీ మంత్రులు గానీ మాజీ ఎమ్మెల్యేలు గానీ ఎవరు స్పందించడం లేదన్నారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం 27 వేల 360కోట్లు ఖర్చు చేసిన ఏ ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు ప్రాజెక్టు నిర్మాణ విషయంలో వారి అవగాహనరాహిత్యం ఎలా ఉందంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మొదటి పంపు నిర్మాణాలు పూర్తికాకముందే చివరి పంపు నిర్మాణానికి టెండర్లు పిలవడం విడ్డూరమన్నారు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి స్టేజి 1 స్టేజి 2 స్టేజి 3 ల ప్రకారం స్టేజీల వైజ్ గా పనులు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు నార్లపూర్ నుంచి ఎదుల రిజర్వాయర్ వరకు 15 లక్షల క్యూసెక్కుల హార్డ్ రాక్ వచ్చిందని ఇందుకు సంబంధించి రూ. 450 కోట్ల రూపాయలు పెండింగ్లో పెట్టారని ఆయన తెలిపారు నార్లాపూర్ ఏదుల, వట్టెం, కర్వేనా నిర్మాణాల పై రూ.6,868 కోట్లు ఖర్చు చేసి కేవలం కమిషన్లు దండుకున్నారే తప్ప రైతులకు ల్యాండ్ ఆక్వేవేషన్ డబ్బులు కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు అప్పటికి ఇప్పటికీ ఉన్న రేట్లకు పాలమూరు రంగారెడ్డి ప్రస్తుతం పూర్తి కావాలంటే ప్రస్తుత రేట్ల ప్రకారం దాదాపు రూ.65 వేల కోట్లు ఖర్చవుతుంది అన్నారు పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం నిర్మాణాలపై లక్షల కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరానికి నీళ్లు రాలేదన్నారు నేటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే గొలుసుకట్టు నీటి ద్వారానే ఆయకట్టుకు నీరందుతుందన్నారు రెండు కోట్ల 80 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది ప్రాజెక్టులపై ఎలాంటి అవగాహన లేని నాయకులు నేడు ప్రజల మధ్యకు వెళ్లి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు మొగోడివైతే మగతనం ఉంటే అని మాట్లాడే కే టి ఆర్ నవంబర్ 30న ఒకసారి, ఏప్రిల్ లో మరోసారి రేవంత్ రెడ్డి మగతనం ఏంటో చూశాడని ఇంకా నమ్మకం లేకపోతే నేరుగా వస్తే మా ముఖ్యమంత్రి మగతనం ఏంటో చూయిస్తారని ఎమ్మెల్యే సవాల్ విసిరారు గ్రూప్ -1 అభ్యర్థుల పట్ల నిందారోపణలు చేసిన కేటీఆర్ పై వనపర్తి లోనే మొట్టమొదటిగా పోలీసులకు ఫిర్యాదు చేశామని అహర్నిశలు కష్టపడి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు కుటుంబ సభ్యుల్లోనే దయ్యాల పార్టీ అంటూ చెల్లి ఒకపక్క చెబుతున్న బావా బామ్మర్దుల కు అర్థం కావడంలేదని ముందు మీ కుటుంబ కలహాలు తెంచుకొని ప్రజల ముందుకు రావాలని ఆయన సూచించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి ఆత్మహత్య

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని కాకర్జాల గ్రామంలోని మనోహర్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో చోటుచేసుకుంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మోహన్ అనే యువకుడు గత మూడు నెలలగా మనోహర్ మినరల్స్ ప్రైవేట్లిమిటెడ్లో విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఎవరూలేని సమయంలో కంపెనీలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై మండల ఎస్ఐ విక్రమ్ ను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.కాగా కాకర్జాల గ్రామ ప్రజలు ఈ సంఘటన జరిగిన కూడా పోలీసులకు సమాచారం ఎందుకు ఇవ్వలేదని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచవద్దని విజ్ఞప్తి



**ఊట్కూర్ మేజర్న్యూస్:** కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి డ్యాం ఎత్తు 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచకూడదని తెలంగాణ మంత్రులు, అధికారులు కర్ణాటక ప్రభుత్వానికి తెలియజేయాలని జల సాధన సమితి జిల్లా కో-కన్వీనర్ హెచ్. నర్సింహా విజ్ఞప్తి చేశారు. డ్యాం ఎత్తు పెరిగితే ఉమ్మడి మహబూబ్నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలు ఎడారులుగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న మక్తల్%-%నారాయణపేట%-%కొడంగల్ ఎత్తిపోతల పథకం, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టులపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో కలిసి సుప్రీంకోర్టులో గట్టి వాదనలు వినిపించి తెలంగాణ రైతాంగానికి న్యాయం చేయాలని కోరారు. కర్ణాటక మంత్రివర్గం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచాలని తీసుకున్న నిర్ణయం పట్ల స్పష్టత ఇవ్వాలని, తెలంగాణ రైతులకు అండగా నిలవాలని సూచించారు. అల్మట్టి డ్యాం నిండిన తర్వాతే జూరాల ప్రాజెక్టుకు నీళ్లు అందుతాయని, ఒకవేళ డ్యాం ఎత్తు పెరిగితే జూరాల ప్రాజెక్టుకు కూడా నీళ్లు ఇవ్వడం కష్టమవుతుందని అన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో భక్తుల సందడి



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ఐజ నాగేంద్రం షాపు యజమాని సుధాకర్ రావు దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా అర్చకులు మధుసూద నాచారి రవి పూజలు నిర్వహించి ప్రారంభించారు. అన్నదాతను పట్వారి అరవిందరావు స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు కొండా సత్యయాదవ్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయమే సత్య యాదవ్ రాజకీయ గురువులు బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి నివాసాలకు వెళ్లి వారి ఆశీస్సులు తీసుకున్నారు.వారు సత్య యాదవ్ ను శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించి ఆశీర్వదించారు.ఆ నంతరం పార్టీ నాయకులు, అభిమానులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్య యాదవ్ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి శ్రావణ్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ క్షేత్రాన వెలసిన శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను తెలంగాణ హై కోర్ట్ న్యాయ మూర్తి %చీ. ఎ%. శ్రావణ్ కుమార్ దర్శించు కున్నారు. వీరికి అర్చకులు, దేవాలయ కార్యనిర్వహణ అధికారి దీప్తి స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరితో పాటు జోగులాంబ గద్వాల జిల్లా జడ్జి ప్రేమలత, అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ ఉన్నారు.

## నీట్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు





**మల్దకల్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండల పరిధిలోని శేషం పల్లి గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి మనుమరాలు సంజీవ రెడ్డి రాధా దంపతుల కుమార్తె ఎస్.అనన్య, మేకలసోంపల్లి గ్రామానికి చెందిన కె. ఆంజనేయులు సుజాత దంపతుల తనయుడు కే.ఉదయ్ కుమార్ ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మహబూబాద్ జిల్లా లో మెడికల్ కాలేజ్ సీటు సాధించాడు. అనన్య మహబూబ్ నగర్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని కష్టపడి చదివి మెడిసిన్ లో సీటు రావడం పట్ల ఆనందంగా ఉందని వారు అన్నారు. భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేయడం మా లక్ష్యమని అన్నారు. ఆ గ్రామాలలో మొట్టమొదటిసారిగా మెడిసిన్ లో ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ముగిసిన ఆది కర్మయోగి అభియాన్ శిక్షణ



**మహమ్మదాబాద్ మెజర్న్యూస్:** మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆది కర్మ యోగి అభియాన్ శిక్షణ తరగతులు నిర్వహించిన. గిరిజన సంక్షేమ శాఖ బ్లాక్ మాస్టర్ ట్రైనర్. పద్మ.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గిరిజన గ్రామాలలో ప్రజల యొక్క జీవన ప్రమాణాలను మెరుగుపరచడం. అందరికీ విద్య ఆరోగ్యం.పౌష్టికాహారం. త్రాగునీరు. వ్యవసాయం. ఉపాధి అవకాశాలు. మురుగునీటి కాలువలు. విద్యుత్ రంగాలలో సమగ్ర అభివృద్ధి కోసం కృషి ఆది కర్మయోగి అభియాన్ శిక్షణ తరగతుల ద్వారా ట్రైనర్స్ కు తెలియజేశామని తెలిపారు. శుక్రవారం మొదలైన ఈ తరగతులు రెండు రోజులపాటు నిర్వహించామని అన్నారు. గిరిజన గ్రామాల యొక్క ప్రణాళికలను తయారు చేయుటకు తగు సూచనలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి సూపర్వైజర్. పద్మమ్మ ఎంపిహెచ్(ఎఫ్) హరీ చంద్రుడు ఏపీఓ.రాజు నాయక్ ఎంఈఓ రామకృష్ణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లావణ్య ఫారెస్ట్ బీట్ ఆఫీసర్. టీచర్లు.పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు. ఏఎన్ఎమ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రెండు పథకాలను సద్వినియోగం చేసుకోండి

### - మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం ఎ.రషీద్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల అభ్యున్నతి కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించిందని ఈ పథకా లను సద్వినియోగం చేసుకో వాలని నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధి కారి ఎం.ఎ.రషీద్ కోరారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు, విడాకులుపొందినవారు, అనాధలు, అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి 50 వేల సాయం,రేవంతన్నా కా సహా రా మిస్కీన్ల కోసం ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కోసం ఒక్కొక్కరికి లక్ష గ్రాంట్ ను కేటాయించడం జరిగిందన్నారు. అర్హత కలిగి న మైనారిటీ మహిళలు, ఫఖీ ర్, దుదేకుల వారు తమ ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ల వివరాలు ఇలా ప్రారంభం : 19-09-2025 చివరి తేదీ : 06-10-2025 ఆఫ్లైన్ దరఖాస్తులు పరిగణలోకి తీసుకోరనీ తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్లో tgobm ms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించ డానికి వచ్చేనెల 6న చివరితేదీ అని వివరించారు. ఈసదవకాశాన్ని మైనారిటీమహిళలు, ఫఖీర్, దుదేకుల వారు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. మరిన్ని వివ రాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని సంప్ర దించాలని సూచించారు.

## అచ్చంపేట మండలంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండలంలోని రంగాపూర్ శక్తి కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల ఉపాధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్‌చార్జి గండికోట తిరుపతయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దేశ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా జరుగుతున్న "సేవా పక్షం" లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట బీజేపీ మండల అధ్యక్షులు కాట్రావత్ జ్యోతి పాల్గొన్నారు. గ్రామంలోని అంగన్వాడీ మరియు పల్లె దవాఖాన పరిసరాలలోని పిచ్చిమొక్కలను తొలగించి, ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం మండల కో-కన్వీనర్ వడ్లకొండ గణేష్, మండల కార్యవర్గ సభ్యులు కొంగర జ్యోతి, బూత్ అధ్యక్షులు సీతారాం, కొంగర రమేష్, సీనియర్ నాయకులు శంకర్, భరత్, మల్లేశ్ పాల్గొన్నారు.

## ముగించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు



**తెలకపల్లి మేజర్ న్యూస్:** మండల కేద్రంలోని బాయ్స్ పాఠశాలలో 2025 ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో భాగంగా శాంతిని కేతన్ విద్యాలయం విద్యార్థులు -14, బాలుర కబడ్డీ పోటీలో పాల్గొని మండల స్థాయిలో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. ఆటలో మంచి ప్రతిభ కనబరిచిన ఇదే విద్యాలయం కు చెందిన తొమ్మిదవ తరగతికి చెందిన %ఎ%. నాగచైతన్య గౌడ్ మరియు ఎనిమిదవ తరగతికి చెందిన %ఎ%. కైలాష్ లు జిల్లాస్థాయికి అంపికయ్యారు. ఇట్టి పోటీలో పాల్గొని ద్వితీయ స్థానంతో పాటు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ దీప సెబస్తియన్, పాఠశాల యాజమాన్యం సురేంద్రరావు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలలో చదువుతోపాటు ఆటల పోటీలలో పాల్గొనాలని తెలియజేశారు. వారిలో చైతన్యం రావడానికి స్నేహ సంబంధమైన బాంధవ్యాలు కలగాలని విద్యార్థులకు తెలియజేశారు. భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు పరశురాములు, తిరుపతయ్య మహేష్, రమేష్ తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు గ్లాసుల పంపిణీ



**వంగూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అచ్చంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య సొంత డబ్బులతో స్టీల్ ప్లేట్లు గ్లాసులను పంపిణీ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె.వి.ఎన్.రెడ్డి హాజరై విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన ప్లేట్లు గ్లాసులను క్యామ మల్లయ్య పంపిణీ చేసినందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. మండలంలో క్యామ మల్లయ్య చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఎంపీడీవో బ్రహ్మచారి ఎంఈఓ మురళీమోహనా చారి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు నాసు చంద్రశేఖర్ బాలకృష్ణ శివాజీ రాము భగవంతు పాల్గొన్నారు.

## దేవాలయంలోనే మానసిక ప్రశాంతత

### - మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేవాలయాలోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత ఉప్పల వెంకటేష్ అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ కన్యక పరమేశ్వరి దేవి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శ్రీదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు పాల్గొనవలసిందిగా ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు తదితరులు ఉన్నారు.

# ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వపరంగా అండగా ఉంటాం

- ఆదివాసి మహిళా మృతదేహం అడవిలో వదిలేసిన సంఘటనపై ఎమ్మెల్యే ఆరా
- ఘటనకు బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటాం
- స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని ఆదివాసి మహిళ మృతదేహం అడవిలో వదిలేసిన ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆర్ఆర్ తీశారు స్పందించిన ఎమ్మెల్యే ఐటీడీఏ అధికారులకు చెంచుల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి సాధించాలని ఆదేశించారు. ఆదివాసి మహిళ సంఘటనపై స్పందించిన రాష్ట్ర మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం ఈర్లపెంటకు చెందిన గురువమ్మ గత రెండు రోజుల క్రితం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది, 108 సిబ్బంది ఆదివాసి మహిళా మృతదేహాన్ని పరాహబాద్ చౌరస్తా వద్ద వదిలి వెళ్ళడం చాలా బాధాకరం అని ఈఘటనకు బాధ్యులైన శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో ఆదివాసి ప్రజల నివసిస్తున్నా పెంటలలో ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఐటిడిఏ ద్వారా అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందిని, బాధ్యత మహిళా కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఆదుకుంటాం అని అన్నారు. ఘటనపై రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మరియు జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఐటిడిఏ అధికారులు స్పందించి ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధ్యత కుటుంబాన్ని కూడా త్వరలోనే సందర్శించి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుంది ప్రభుత్వం తరఫున, కాబట్టి పెంటల్లో నివసిస్తున్నటువంటి ఆదివాసి లకు ఎటువంటి వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అచ్చంపేట ఏరియా హాస్పిటల్ కి సంప్రదించి పూర్తిస్థాయిలో వైద్య సేవలు పొందాలని సూచించారు.

# గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచినప్పుడే గాంధీజీ కలలు గన్న స్వచ్ఛమైన ఆరోగ్యమైన భారతదేశాన్ని చూస్తాం

### - జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచగలిగినపుడే జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్య భారతదేశాన్ని నిర్మించగలమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పేర్కొన్నారు. స్వచ్ఛత హిసేవా - 2025లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శనివారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉదయం స్థానిక అమ్మ చెరువు ట్యాంక్‌బండ్ పరిసరాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అధికారులు, ప్రజలు, అగ్ని వీర్ శిక్షణ అభ్యర్థులు తదితరులు ప్లాస్టిక్, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు స్వచ్ఛతను పాటిస్తూ, తోటివారికిసైతం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్న చెత్త ను శుభ్రం చేసి ప్లాస్టిక్ కవర్లు, చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డును తరలించారు. అదనపు కలెక్టర్ మాట్లడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచగలిగినపుడే జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్య భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని చెప్పారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమిలో ప్లాస్టిక్ జరుగకుండా భూమిలో నీటిని ఇంకనివ్వకుండా పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు భాగస్వాములు కావాలన్నారు. అంతేకాకుండా, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్ల పైన, కాలువల్లో కాకుండా తడిపొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనాల్లోనే వేయాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై దృష్టి సారించాలన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు ఈగలు పెరిగి అనేక అనారోగ్య సమస్యలకు కారణాలు అవుతాయని అన్నారు. అనారోగ్యాల వల్ల సంపాదించిన డబ్బులు ఆసుపత్రికి వెచ్చించాల్సి వస్తుందని, అందువల్ల పరిసరాల శుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుం దన్నారు. స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో పిడిఆర్‌డిఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జల్, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, సహాయ లీడ్ అధికారి సాయి కుమార్, పురపాలక సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి వనపర్తి రాక

### - మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** నేడు, రేపు రెండు రోజులపాటు వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సెపక్తక్రా ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 21న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్న 11వ సెపక్తక్రా టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను శనివార అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలోని గతంలో ఉన్న పది జిల్లాల పరిధిలో మొత్తం 20 టీములు ఈ పోటీల్లో పాల్గొంటారని 10 టీములు మహిళలు 10 టీంలు పురుష క్రీడాకారులు సెపక్తక్రా టోర్నమెంటులో పాల్గొంటారని ఆయన తెలిపారు. మంత్రి వాకిటి శ్రీహరి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ పోటీలను తిలకించేందుకు జిల్లాలోని క్రీడాకారులతో పాటు క్రీడాభిమానులు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సెపక్తక్రా పోటీల్లో వనపర్తి నియోజకవర్గంలోని జిల్లా ఖిల్లా గణపురం మండలానికి చెందిన జాతీయ క్రీడాకారిణి వనిత ప్రభుత్వ ఉద్యోగం సాధించిందని ఆమె కూడా ఈ క్రీడా పోటీలో పాల్గొంటూ మరోసారి జాతీయస్థాయి నేషనల్ పోటీలకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ క్రీడల్లో ఎంపిక అయిన క్రీడాకారులు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తో పాటు భాస్కర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, గట్టు వెంకన్న, ఉప్పల భాస్కర్, జగదీశ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వికలాంగులకు సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన పురస్కరించుకొని మండల వికలాంగులకు మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయం ఆవరణలో బిజెపి పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వికలాంగులను అందరినీ ఒకే విధంగా ఒకే భావంతో ఉండే విధంగా ప్రోత్సహించాలని ఈ సిద్ధాంతంతో నరేంద్ర మోడీ ఆశయమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి మండల ఇన్చార్జి కదిరి మధు మాజీ మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ మల్లికార్జున్ జర్నల్ సెక్రెటరీ రామన్ గౌడ్ శివ అశోక్ రెడ్డి ఉపాధ్యక్షులు రాము ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మహేష్ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రాజేందర్ కోశాధికారి అనురాగ్ బూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య యాదవ్ జన్మదిన వేడుకలు



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** నారాయణ పేట బిజెపి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కోయిలకొండ వివేకానంద చౌరస్తాలో మండల బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. సత్య యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయనకు మండల బిజెపి నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్రాంరెడ్డి, శ్రీధర్, కృష్ణ, వెంకటేనాయక్, మల్లేష్ గౌడ్, నరేష్ చారి ,వీరేష్ ,నిరంజన్ రెడ్డి, వెంకటేష్, రాజు, పుల్లయ్య, గోపాల్ ,మోహన్ గౌడ్, ఆనంద్, రాజేందర్ ,నరసింహా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శనేశ్వర స్వామికి పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వవసు సంవత్సరం భాద్రపద మాసం కృష్ణ పక్షం శనివారం నాడు బిజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శనేశ్వర స్వామికి భక్తులచే అమావాస్య ముందు చతుర్దశి నాడు తిల తైల అభిషేక,అర్చన, ప్రత్యేక పూజలు, అభిషేకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగాయి.శ్రీసార్థాసప్త జేష్ఠమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలోభక్తి పూర్వకంగా స్వామివారిని కొలవడం ఎంతో విశేష ఫలితం అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, కమిటీ సభ్యులు రాజేష్, ప్రభాకరచారి, పుల్లయ్య, అధ్యక్షులు వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక రుగ్మతలు దూరం : డిఐఈఓ,ఎర్ర అంజయ్య



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వనపర్తిలో హార్ట్ ఫుల్‌నెస్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ పిఆనంద్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినిలచే యోగాసనాలు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య పాల్గొని విద్యార్థినీలతో పాటు యోగాసనాలు మరియు క్రీడలలో పాల్గొన్నారు. డిఐఈఓమాట్లాడుతూ నిత్య యోగ మరియు ధ్యాన సాధన చేయడం ద్వారా శారీరక మరియు మానసిక రుగ్మతలను దూరం చేసుకోవచ్చునని ఒత్తిడిని జయించి చదువులో చురుకుగా ఉండడం ద్వారా పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ టి.యాదగిరి మరియు అధ్యాపకులు కవిత, రమేష్, రాములు నాయక్, రీనా, సునీత,సుగుణ, ప్రశాంతి, నరసింహా, విష్ణు, చిట్టి, ప్రియాంక, పుష్పలత, మరియు అధ్యాపకేతర బృందం సయ్యద్, ఉనిసబేగం, శ్రీరాములు, మహబూబ్, ఈనిషా బేగం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హిసేవ ప్రోగ్రాంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో స్వచ్ఛత హిసేవ కార్యక్రమం లో భాగంగా శని వారం రోజున పిఎస్ జడ్.పి.హెచ్.ఎస్ కొన్నూర్ పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛతసేవా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సెక్రెటరీ రవికుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారతదేశం కోసమైతే కలలు కన్నారో దానిలో కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందిన దేశాన్ని చూడాలని కూడా కలలు కన్నారు మహాత్మా గాంధీ భారతదేశ బానిస సంఖ్యలను తెంపి స్వాతంత్రం తెచ్చారు. సంపూర్ణ పారిశుధ్యాన్ని పాటించి భారతమాతకు సేవ చేయడం ఇప్పుడు మన కర్తవ్యం కనుక ప్రతి ఒక్కరు బహిరంగ మలమూత్ర విసర్జనకు వెళ్లకుండా మరుగుదొడ్లు వాడుకోవాలి అని అన్నారు. విద్యార్థులు, ఎంపీడీవో గ్రామ సెక్రెటరీ మరియు ఉపాధ్యాయులు చేత స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించి గ్రామంలో అవగాహన కల్పించడం అయినది.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం ఆరోగ్యభారత్ నిర్మిద్దాం

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు**



వనపర్తి టౌను మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం 2025లో భాగంగా శనివారం రోజు వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన సేవాపక్షం పట్టణ కో కన్వీనర్ కదమంచి శివ ఆధ్వర్యంలో 8వ వార్డు మున్సిపల్ పార్కులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొనసాగుతున్న సేవా పక్షంలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో స్వచ్ఛత పరిశుభ్రత అంశంపై స్వచ్ఛభారత్ పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, స్వచ్ఛభారత్ ప్రేరణగా అనారోగ్య భారతం భారత్ నుండి ఆరోగ్య భారత్ నిర్మించాలని మోడీ లక్ష్యంతో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి కుటుంబం కూడా తన వంతు బాధ్యతగా నూరు శాతం వాడకం తగ్గించాలని ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి హాని కలిగితే ఓజోన్ పొర ప్రమాదంలో చిక్కుకొని భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందే అవకాశం కూడా లేదని ప్రతి ఒక్కరు కూడా తన ఇంటిని తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య భారత్ కు సహకరించాలని పిలుపునిచ్చారు స్వచ్ఛభారత్ కార్యక్రమం సందర్భంగా ఎనిమిదో వార్డ్ జంగాల గుట్టకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు కడమంచి ముత్యాలుని సన్మానించడం జరిగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షులు భాషటి శ్రీనివాసులు పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ పట్టణ కోశాధికారి కూన శ్రీకాంత్ కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకులు ముత్యాలు విజయ్‌సాగర్, వార్డు ఇంచార్జ్ చిన్నరాయుడు, శివ, నరేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం




**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రం లోని జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ ఎం.ఆర్ సునీత మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి బృందం, ప్రభుత్వ ఆసుపత్రి బృందం మరియు ప్రైవేటు త్రినేత్ర ఆసుపత్రి సహాయ సహకారాలతో జిల్లా కోర్టు ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఉచితంగా కోర్టు సిబ్బందికి మరియు న్యాయవాదులకు ప్రజలకు చెవి పరీక్షలను నిర్వహించారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాల గురించి తెలియజేశారు. మరియు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సైకియాట్రిస్ట్ డాక్టర్ పుష్పలత గారు మానసిక ఒత్తిడిలను దూరం చేసుకోవడానికి సూచనలను ఇచ్చారు. డాక్టర్ నదియా గారు మానవ రూపం కలిగిన బొమ్మకు చేసి చూయించారు. అదేవిధంగా %జుచీ% స్పెషలిస్ట్ డాక్టర్ సుధీంద్ర మాట్లాడుతూ చెవి సంబంధిత వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి కళార్చన, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ టీ కార్తిక్ రెడ్డి, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి బి శ్రీలత, డాక్టర్ రామచంద్రరావు ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ సుధీంద్ర, డాక్టర్ అఖిల్, డాక్టర్ శశాంక్, %బూచీవీ% మౌనిక, సీనియర్ న్యాయవాదులు, న్యాయవాదులు కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ని విజయవంతం చేద్దాం

**- బాలానగర్ రాజాపూర్ ప్రీమియర్ లీగ్ డైరెక్టర్ రాజు మరియు ఆర్గనైజర్ సభ్యులు**



**బాలానగర్ మేజర్‌న్యూస్:** బాలానగర్ రాజాపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభమై వచ్చేనెల 7వ తేదీన ముగిస్తుందని ఈ క్రికెట్ టోర్నమెంట్ లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా బిఆర్ పిఎల్ డైరెక్టర్ రాజు మరియు ఆర్గనైజింగ్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ నుండి ప్రారంభమయ్యే బీఆర్పిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో 12 టీంలు పాల్గొంటున్నాయని ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతి లక్ష రూపాయలు స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, రెండవ బహుమతి 50,000 మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మూడవ బహుమతి 25 వేల రూపాయలు డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపొందిన క్రీడాకారులకు అందజేసేందుకు ముందుకువచ్చారని కాబట్టిఈ టోర్నమెంట్లో ఉమ్మడి బాలనగర్ మండలంలోని క్రికెట్ క్రీడాకారులు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నామని బిఆర్ పిఎల్ ఆర్గనైజింగ్ సభ్యులు భూపాల్ రెడ్డి, వినోద్ వేణు, దేవేందర్, శ్రీకాంత్, శ్రీను గౌడ్, భరత్, రాఘవేందర్ రెడ్డి, తదితరులు ఓ ప్రకటనలో తెలిపారు.

# యూత్‌ఫర్ సేవా ఆధ్వర్యంలో స్టడీకిట్ పంపిణీ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలం మార్చాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న జీడిపల్లి తండా ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న 20 మంది విద్యార్థులకు యూత్ ఫర్ సేవా కల్వకుర్తి ఆధ్వర్యంలో స్టడీ కిట్ (స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, స్కెచ్ క్రేయాన్ ప్యాకెట్స్ తో కూడిన పౌచ్, జాతీయ నాయకుల చిత్రాలతో కూడిన స్టిక్కర్స్, పెన్నులు పెన్సిల్ స్కేల్) లను యూత్ ఫర్ సేవా సభ్యులు అనిల్ భగత్, రాజు, కల్వకుర్తి మండల ఎంఈఓ శంకర్ నాయక్, మార్చాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ తో కలిసి విద్యార్థులకు అందజేశారు, యూత్ ఫర్ సేవ సభ్యులు అనిల్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఉద్దేశంతో యూత్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ ఎన్నో విద్యా కార్యక్రమాలు చేపట్టిందని అందులో మండలంలో కొన్ని మంచి పాఠశాలలు ఎంచుకొని అక్కడి విద్యార్థులను ప్రోత్సహించడానికి చదువులో రాణించడానికి స్టడీ కిట్స్‌ను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎంఈఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు తండాకు రావడం అదృష్టమని వారి సేవలు త లి్ల ద ం ( డ ు ల ు ఉపయోగించుకోవాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం యూత్ ఫర్ సేవా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు, ఇలాంటి సంస్థలు ఇంకా బాగా అభివృద్ధి చెంది విద్య అందరికీ అందేలా చూడాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ ప్రైవేటుకు ధీ టుగా నడపబడుతున్న ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మేమున్నామంటూ ముందుకు వచ్చిన యూత్ ఫర్ సేవ ఆర్గనైజేషన్ ని అభినందిస్తూ భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు చేపట్టాలని మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. యూత్ ఫర్ సేవా సభ్యులను, ముఖ్య అతిథులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు రఘురాం, పంచాయతీ కార్యదర్శి శశిధర్,నాయకులు భీమ్లా నాయక్, శ్రీను, అంగన్వాడి టీచర్ స్వాతి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**- బిజెపి మండల అధ్యక్షులు గువ్వని నవీన్**



**లింగాల, మేజర్ న్యూస్:** పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేవని వారు ప్రజారోగ్యం లేదని బిజెపి మండల అధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గువ్వనినవీన్ ఆధ్వర్యంలో సేవ పక్షం కార్యక్రమంలో భాగంగా శనివారం సురాపూర్, లింగాల గ్రామాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవాపక్షం కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని అన్నారు. సమాజానికి వారుచేస్తున్న సేవలు చిరస్మరణీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛపక్షం సాయి సాగర్, కో కన్వీనర్ సైదులు, హేమంత్, బిజెపి పార్టీ నాయకులు శ్రీనివాసులు, కిషోర్, సత్యనారాయణ, మహేష్ ,సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి కూలీ బిడ్డకి డాక్టర్ సీటు



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శనివారంవెలువడిన ఎంబిబిఎస్ ఫలితాలలో శ్రీరంగపూర్ మండల కేంద్రం అంబేద్కర్ నగర్ కు చెందిన నాగమ్మగారి స్వామి, రాధ కుమారుడు మనోజ్ 384 మార్కులతో నిర్మల్ (ఆదిలాబాద్) ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించడం జరిగింది. మొదటి నుండి కూడా గురుకుల ప్రభుత్వ పాఠశాలలో (దేవరకద్ర) మరియు ఇంటర్మీడియట్ అచ్చంపేటలో, ఒక సంవత్సరం గౌలిదొడ్డి ప్రభుత్వ కళాశాలలో కోచింగ్ తీసుకుని కష్టపడి చదివి ఈ సీటు సాధించడం జరిగింది. తల్లి తండ్రులు ఇద్దరు కూడా హైదరాబాద్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తూ తమ కుమారుడిలో ఉన్ననైపుణ్యాన్ని గుర్తించి ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడం జరిగింది. ఇప్పటి వరకూ అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీ లో మనోజ్ తో కలిపి నలుగురు సీటు సంపాదించడం జరిగింది. తన విజయానికి గ్రామస్థులు మరియు అంబేద్కర్ కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**- జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎం. హృదయ రాజు**

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు**



**గద్వాలటౌన్ మేజర్ న్యూస్:** విద్యతోనే సమాజం మార్పుతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి ఎం.హృదయ రాజు అన్నారు. గద్వాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు జూనియర్లకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సినీ, జానపద నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. నోడల్ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మార్చగల మహత్తర శక్తి చదువులోనే ఉందని, అందువల్ల పట్టుదలతో చదవాలని సూచించారు. ప్రిన్సిపాల్ అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ ఏరియా లో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజిర్‌న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని నది అగ్రహారం సమీపంలో ఇండస్ట్రియల్ ఏరియా నందు సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై భూమి పూజచేసి పనులను ప్రారంభించారు. మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా రూ. 3.94 కోట్ల వేరుశెనగ విత్తనాలు

**- నూనెవిత్తుల పథకంలో 5475 ఎకరాలకు సాయం**
**- విత్తనాలతో పాటు ఉత్పత్తి పెరుగుదలకు చర్యలు**
**- వ్యవసాయ యాంత్రీకరణలో సబ్సిడీపై 1029 యంత్రాలు**
**- రూ.వెయ్యి నుంచి 2 లక్షల దాకా అందనున్న రాయితీ**
**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**జడ్చర్ల రూరల్, మేజర్‌న్యూస్:** జాతీయ నూనె విత్తుల అభివృద్ధి పథకం కింద జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని 5475 మంది రైతులకు ఒక్కో రైతుకు ఒక ఎకరానికి 60 కిలోల చొప్పున సుమారు రూ.3.94 కోట్ల విలువైన వేరుశెనగ విత్తనాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఆయా మండలాల్లో ఎంపిక చేసిన క్లస్టర్లలోని రైతులకు ఈ విత్తనాలను అందించనున్నట్లు తెలిపారు. దీనితో పాటుగా వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా నియోజకవర్గంలోని రైతులకు 40శాతం సబ్సిడీతో 1029 యంత్ర పరికరాలను అందించనున్నట్లు వివరించారు. నూనె విత్తుల అభివృద్ధి పథకంలో భాగంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో ఎంపిక చేసిన క్లస్టర్లలో 5475 ఎకరాల (2190 హెక్టార్లు)ను వేరుశెనగ సాగు కోసం ఎంపిక చేసినట్లు శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి చెప్పారు. జడ్చర్ల మండలంలో 500 హెక్టార్లు, మిడ్జిల్ మండలంలో 500 హెక్టార్లు, నవాబుపేట మండలంలో 500 హెక్టార్లు, ఉర్కొండ మండలానికి 600 హెక్టార్లు, బాలానగర్ మండలానికి 60 హెక్టార్లు, రాజాపూర్ మండలానికి 30 హెక్టార్లు చొప్పున ఈ పథకంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. జడ్చర్ల మండలంలో ఆలూరు, కొండేడు, పెద్ద ఆదిరాల, మల్లెబోయిన్ పల్లి, నస్రుల్లాబాద్, పోలేపల్లి, గంగాపూర్, జడ్చర్ల. కోడుగల్ గ్రామాలను క్లస్టర్లుగా ఎంపిక చేసారని చెప్పారు. మిడ్జిల్ మండల పరిధిలోని మిడ్జిల్, వస్పుల, కొత్తూరు గ్రామాలను క్లస్టర్లుగా ఎంపిక చేయగా, బాలానగర్ మండలంలో చిన్నరేవల్లి, రాజాపూర్ మండలంలో పలుగు తాండాలను వేరుశెనగ క్లస్టర్లుగా వ్యవసాయ అధికారులు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అలాగే ఊర్కొండ మండలంలో బొమ్మరాసిపల్లి, మాదారం, రాచపల్లి, రేవల్లి, ఊర్కొండ గ్రామాలను వేరుశెనగ క్లస్టర్లుగా అధికారులు ఎంపిక చేసారని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన క్లస్టర్లలోని రైతులకు ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 60 కిలోల వేరుశెనగ విత్తనాలు చొప్పున ఉచితంగా ఇస్తారని చెప్పారు. అదేవిధంగా వ్యాల్యూచైన్ క్లస్టర్స్ (వీసీసీ) పథకంలో భాగంగా రైతుల పొలాల్లో భూసార పరీక్షలు, వేరుశెనగలో మంచి దిగుబడులు సాధించడానికి అవసరమైన శిక్షణలు ఇవ్వడంతో పాటుగా స్వచ్ఛంధ సంస్థల ద్వారా మార్కెట్ లింకేజీలను కూడా ఇప్పించడానికి ప్రయత్నించడం జరుగుతుందన్నారు.

***40 శాతం సబ్సిడీతో 1029 యంత్ర పరికరాలు :*** కాగా వ్యవసాయ యాంత్రీకరణ (ఫాంమెకనైజేషన్) పథకంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా రైతులకు 1029 యంత్ర పరికరాలను 40శాతం రాయితీతో అందించనున్నామని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రొటోవేటర్లు, ఎరువులు విత్తనాలు వేసే గొర్రు, కల్టివేటర్లు, పొలం గట్లు కట్టే యంత్రాలు (బండ్ ఫార్మర్లు), కలుపుతీసే పవర్ వీడర్లు, బ్రష్ కట్టర్లు, పవర్ టిల్లర్లు, గడ్డి చుట్టే యంత్రాలు తదితర యంత్రాలను ఈ పథకంలో భాగంగా రైతులకు అందించనున్నామని తెలిపారు. వీటిలో నియోజకవర్గానికి 733 బ్యాటరీ స్ప్రేయర్లు రాగా వాటికి రూ.1000 సబ్సిడీ ఉంటుందని చెప్పారు. అలాగే 126 పవర్ స్ప్రేయర్లు మంజూరు కాగా వాటికి రూ.10 వేల చొప్పున సబ్సిడీ ఉంటుందన్నారు. రొటొవేటర్లు 30 వచ్చాయని, వాటికి రూ.50 వేల సబ్సిడీ ఉంటుందని తెలిపారు. విత్తనాలు ఎరువులు వేసే గొర్రుపై రైతులకు రూ. 30 వేల సబ్సిడీ ఇస్తారని, నియోజకవర్గానికి ప్రస్తుతం 6 గొర్రులు మంజూరు అయ్యాయని చెప్పారు. నియోజకవర్గానికి 32 కల్టివేటర్లు మంజూరు కాగా వీటిపై రూ. 20 వేలు సబ్సిడీ ఇస్తారన్నారు. బండ్ ఫార్మర్లలో మ్యాన్యువల్ గా పని చేసే 3 యంత్రాలు మంజూరు కాగా వాటిపై రూ.15 వేలు, ఆటోమేటిక్ గా పని చేసే యంత్రాలు 4 మంజూరు కాగా వాటిపై రూ.1.50 లక్షలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు. అలాగే 5 పవర్ వీడర్లు మంజూరు అయ్యాయని వీటిపై రూ.35 వేలు రాయితీ ఉంటుందని చెప్పారు. వీటితో పాటుగా 11 బ్రష్ కట్టర్లు మంజూరు కాగా వీటిపై రూ.35 వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. అలాగే 9 పవర్ టిల్లర్లు 9 మంజూరు కాగా వీటిపై రూ.1 లక్ష, గడ్డి చుట్టే యంత్రాలు 6 మంజూరు కాగా వీటిపై రూ.2 లక్షల చొప్పున సబ్సిడీలు ఉంటాయని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ పథకాలకు సంబంధించిన ఇతర సమాచారం వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓలు), వ్యవసాయ విస్తరణాధికారు(ఏఇఓ) లను సంప్రదించాలని అనిరుధ్ రెడ్డి సూచించారు.

## గద్వాల ఆత్మకూరు వయాకొత్తపల్లి జూరాల మీదుగా నూతన బ్రిడ్జి నిర్మించండి

**- ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేసిన నాయకులు, గ్రామస్తులు**



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి, గుంటుపల్లి, రేకుల పల్లి , మదనపల్లి , శెట్టి ఆత్మకూర్, అగ్రహారం మరియు గద్వాల ప్రాంత ప్రజలు, ముఖ్యనాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. జూరాల ప్రియదర్శిని ప్రాజెక్ట్ నూతన బ్రిడ్జి నిర్మాణం కొత్తపల్లి జూరాల మీదుగా కాక వేరే ప్రాంతాలలో నిర్మాణం చేసినట్లయితే 24 కిలోమీటర్లు దూరం అధిక ప్రయాణం ఉంటుంది కాబట్టి. బ్రిడ్జి నిర్మాణం చేయడం వల్ల ఆత్మకూరు వెళ్లడానికి ప్రయాణికులకు దూరం 10 కిలోలు మాత్రమే అవుతుంది. కాబట్టి కొత్తపల్లి మరియు జూరాల వరకు ప్రస్తుతం గల ప్రస్తుతం ఉన్న రోడ్డు ఉపయోగించడానికి అధికంగా చేయనవసరం లేదు. నిర్మాణానికి అధికంగా సరిపడే భూమి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలకు వ్యాపారస్తులకు, ప్రయాణికులకు, రైతులకు ప్రతి ఒక్కరికి ప్రయాణం సులభంగా అవుతుంది, గద్వాల నుండి హైదరాబాదుకు వెళ్లడానికి కూడా 24 కిలోమీటర్లు తగ్గుతుంది గంట సమయం ఆదా అవుతుంది అని తెలిపారు. కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించి గత ఎన్నో ఏళ్లుగా వివక్షకు గురిఅవుతున్న మా ప్రాంతానికి గద్వాల, ఆత్మకూర్ వయా కొత్తపల్లి జూరాల మీదుగా బ్రిడ్జి మంజూరు చేసి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జి నిర్మాణం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నాయకులు హనుమంత్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మునిస్వామి, సూరి, వివిధ గ్రామస్తులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు**



**అలంపూర్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వము సంక్షేమ పథకాల పేరిట కాలయాపన చేస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. ఎన్నికల సమయంలో ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఇచ్చిన హామీలను నేటికి నెరవేర్చలేక ప్రజలను మోసం చేసిందన్నారు. ఇప్పుడు మైనారిటీ వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొత్త పథకాలకు శ్రీకారం చుట్టి మోసం చేయాలనీ చూస్తుందన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యువజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్న వారికి, అనాధ మహిళలకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి ఆ వర్గ ప్రజలను మరోసారి మోసం చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను చెత్తబుట్టలో వేసిందన్నారు. నేటికీ ఆ దరఖాస్తుల ఆచూకీ లేదన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శలు చేశారు. మోసపూరితమైన వాగ్దానాలతో రాష్ట్ర ప్రభుత్వము కాలక్షేపం వచ్చేస్తుందన్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ధర్మవరం రాముడు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
21 సెప్టెంబర్ 2025

## జూనియర్ కళాశాలలో 9 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొమ్మిది లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శనివారం కల్వకుర్తిఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సూర్యలత స్పిన్నింగ్ మిల్ మేనేజర్ రమణారెడ్డి సమకూర్చిన 100 బెంచిలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించి జూనియర్ కళాశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ షేక్, పంచాయతీరాజ్ డిఇ బసవలింగం, నాయకులు ఆనంద్ కుమార్. విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, రమాకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, చంద్ర కాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాహుల్, గోరటి శ్రీనివాసులు, రేష్మ బేగం, రెహానా బేగం, పాండురంగ రెడ్డి, నానియాదవ్, పడకంటి వెంకటేష్, దున్నసురేష్, పాఠశాల ప్రిన్సిపల్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

### ఆదివాసి నాయకులు సోయం బాపూరావు, తెల్లం వెంకటరావులకు వ్యతిరేకంగా రేపు వనపర్తి జిల్లా కేంద్రంలో లంబాడీల బైక్ ర్యాలీ

**- ఎం చంద్రు నాయక్ గిరిజన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు**



**వనపర్తి, మేజర్ న్యూస్:** లంబాడి జాతిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ నాయకులు సోయం బాపురావు, తెల్లం వెంకట్రావు చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా ఈనెల 22న సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో వనపర్తి జిల్లా గిరిజన సేవా సంఘం అధ్యక్షులు ఎం చంద్రు నాయక్ తెలిపారు. పార్టీలకు అతీతంగా లంబాడి జాతి మొత్తం ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్ని పార్టీలలోని లంబాడి జాతి ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, లంబాడి జాతి మొత్తం బైకు ర్యాలీలో పాల్గొని మన జాతి నీ కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## నారాయణ గురువుకి ఘన నివాళులు అర్పించిన జ్యోతిరావు పూలే బీసీ సంఘం నాయకులు



**మఖ్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ సంఘం మక్తల్ మండల అధ్యక్షుడు రామన్ గౌడ్ ఆధ్వర్యంలో నారాయణ గురువుకి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ...ఆధ్యాత్మిక సమానత్వాన్ని మానవాళికి ఐక్యతను ప్రోత్సహించి, సమాజంలోని మూఢనమ్మకాలను కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని గొప్ప సంఘ సంస్కర్త, తత్వవేత్త ఆధ్యాత్మిక గురువు,ఆయన సామాజిక సమానత్వం, ఆధ్యాత్మిక జ్ఞానోదయం పట్ల చేసిన కృషికి చేసిన మహానుభావుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్, మఖ్తల్ నియోజకవర్గం కన్వీనర్ లొట్టి శివకుమార్, కాట్రేపల్లి మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మాగనూర్ మండల కన్వీనర్ నజీర్, టింగిలి నరేష్, గుంతలి ఆంజనేయులు, కావాలి వెంకటేష్, కలాల్ వెంకటేష్ గౌడ్, కురువ అంజి, పాల్గొన్నారు.

## ఘనంగా బలరామ జయంతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులకు ఆరాధ్య దైవం అయిన బలరాముడు జన్మదిన పురస్కరించుకొని నారాయణపేట జిల్లా పళ్ళబురుజు బహార్ పేట వెంకటేశ్వర దేవాలయం లో బి కే ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వ హించారు. నగర అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప ఆధ్వ ర్యంలో బలరాముని చిత్ర పటానికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బి కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శాసమూల బాలప్ప యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ప్రభువు మిస్కిన్ నగర ఉపాధ్యక్షుడు తంగ విశ్వనాథ్ రెడ్డి, నగర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ గొడుగు, పట్టణ కార్యదర్శి అంజయ్య యాదవ్, సహాయ కార్యదర్శి బాపనపల్లి రాము, బాపనపల్లి శివప్ప, పూల మూల రాజు, గొల్ల ఈరప తమ్మలి ఆంజనేయులు, బాపనపల్లి మహారాజు, తమరి ఆంజనేయులు, బండ గౌండ ఆంజనేయులు, మన్నె సతీష్ కుమార్, అప్పిరెడ్డిపల్లి కళ్యాణ్, గాళ్ళ రాజు, ఆకుల శ్రీనివాస్, ఫుట్పాక్ ఆనంద్, గడ్డం రానా, పొలముల అంజప్ప, బాలకృష్ణ పొలముల హనుమంతు, ఆకుల చంద్రప్ప, బుర్ర బసప్ప, తదితరుల రైతులు పాల్గొన్నారు.

## భాలస్వామి సేవలు అభినందనీయం - పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు

**వనపర్తి, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా విద్యా రంగానికి బాలస్వామి సేవలు ప్రశంసనీయమని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్‌గౌడ్ అధ్యక్షుడు అన్నారు. శనివారం ప్రాథమిక ఉన్నత పాఠశాల తాడిపర్తి పాఠశాల ( గోపాల్‌పేట మండలం) ప్రధానోపాధ్యాయులు హెచ్. భాలస్వామి పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాహితీ కళావేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ పాల్గొన్నారు. నాలుగు దశబ్ధాలుగా ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయులుగా తాను పని చేసినా ప్రతి స్కూల్‌లో అనేక మంది విద్యార్థులను తీర్చిద్దిదారని అన్నారు. మెంటపల్లి పాఠశాల అభివృద్ధి, సవాయిగూడెం పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయడంలో వారి క్రుషి అభినందించదగ్గ విషయం అన్నారు. గోపాల్‌పేట మండలం మండల వనరుల సెంటర్‌లో ఎంఆర్‌పిగా పనిచేశారని, సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం ఆయనకు ఎంతో పేరు తెచ్చిపెట్టాయని కొనియాడారు. మండల ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతు పదవీవిరమణ చేసిన బాలస్వామి సామజానికి సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో కాంప్లెక్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగస్వామి సతార్, శ్రీవర్ధన్ రెడ్డి, నర్సింహారెడ్డి, పి. చంద్రశేఖర్, సంజీవయ్య, రంగస్వామి, శ్రీనివాస్, విజయ్ కుమార్, వెంకట్రామ రెడ్డి, ఉపాధ్యాయులు ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నారాయణ, రాధాకృష్ణ, యష్ణవి,ఇంద్రాణి, గీత, లక్ష్మి,కైసేర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ వర్కర్ల జీతాలు పెంచుతూ పనిభారం తగ్గించుటకు ఈనెల 22న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

**ఐజ మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రాలలో కరపత్రం విడుదల చేస్తూ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ కేజీబీవిలలో మెజార్టీ పాఠశాలలను కళాశాలగా మార్చి విపరీతమైన పని భారాన్ని వర్కర్ల మీద నాన్ టీచింగ్ మీద మోపి అతి తక్కువ వేతనాలతో బానిసలుగా పని చేయించుకోవడం ప్రభుత్వానికి తగదని అన్నారు. ఉద్యోగుల సంఖ్యను పెంచాలి, రోజుకు 12 నుంచి 14 గంటలు పని చేయించుకోవడం సరికాదు వర్కర్లను బానిసలుగా భావించడం అంటే ఇంతకన్నా దుర్మార్గం లేదు. 2016లో సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని చెప్పిన ప్రభుత్వ కేజీబీవీలలో వర్కర్లకు 9750 రూ ఇవ్వడం క్రాఫ్ టీచర్లకు 6500రూ ఇవ్వడం ఏ చట్టం ప్రకారం అమలు చేస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. చనిపోతే చావుకు కూడా సరిపోదు జీతం బతికుంటే బతకడానికి సరిపోయే జీతం లేక చాలా దుర్మార్గమైన జీవితాలు గడుపుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేజీబీవీ వర్కర్లుకు ఉద్యోగులను ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఎప్పుడు పర్మనెంట్ చేస్తారో చెప్పాలన్నారు. మొత్తం మహిళలల చేనిర్వహించబడుతున్న ఏకైక పాఠశాలలు కేజీబీవీలు. అలాంటి పాఠశాలలో మహిళా ఉద్యోగుల పట్ల వివక్ష చూపడం ప్రభుత్వ అధికారులకు తగదని అన్నారు. కేజీబీవీలలో పనిచేస్తున్న వర్గాలకు పిఎఫ్, ఈఎస్ఐ గ్రాటివిటీ చట్టాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విద్యార్థుల సంఖ్య ఆనుగుణంగా వర్కర్లను స్థాపించాలని వర్కర్లకు నైట్ డ్యూటీలు రద్దు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై అందరూ హైదరాబాద్కు కదిలి రావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే మన సమస్యలు పరిష్కారం అవుతాయని కేజీబీవీలో పనిచేస్తున్న వాళ్ళందరూ గ్రహించాలని ఆ వెలుగులో పోరాటాలకి సంసిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో రాధ గీత మాణిక్యమ్మ పుష్ప మ్మ మరియమ్మ భూదేవి సువాసిని.తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను వారి తల్లిదండ్రులు ఎదురుగా పరీక్ష ఫలితాలు

**– పాఠశాలలోని మధ్యాహ్న భోజనం వసతి కల్పన మరియు కంప్యూటర్ ల్యాబ్‌చెట్ల సంరక్షణ మరియు పర్యావరణ సంరక్షణ**

ధరూర్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మండలంలోని రేవులపల్లి ఉప్పేర్ గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి,అధ్యక్షతన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు దసరా సెలవులలో తల్లిదండ్రుల అనుభవాలు మరియు చిన్ననాటి అనుభవాలను పిల్లలకు గుర్తు చేస్తూ సమయాన్ని వృధా చేయకుండా ఆటపాటలతో తర్వాత ఎస్ ఏ 1 ఎగ్జామ్స్ కొరకు పిల్లలను సంసిద్ధులు చేయాలని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. అలాగే పిల్లలను ఎప్పటికప్పుడు గమనించాలని మరియు చెరువుల దగ్గరికి కానీ వ్యవసాయ పనులకు గాని మరియు ఇతరత్రా పనులకు వెళ్లకుండా ఇంటి దగ్గరే వారిని చదివేటట్టు ప్రోత్సహించాలని, ముఖ్యంగా 10వ తరగతి పిల్లలకు ఇప్పటినుంచే స్పెషల్ క్లాసులు జరుగుతున్నందున ఆ క్లాసుల గురించి కూడా తల్లిదండ్రులు పిల్లలతో వాకాబు చేయాలని ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలతో ఈ సందర్భంగా వారు చదివేటట్టు ప్రోత్సహించాలని తెలిపారు. జడ్.పి.హెచ్.ఎస్ రేవులపల్లి పాఠశాలలో పేరెంట్ టీచర్ మీటింగ్ కు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో దసరా సెలవులలో విద్యార్థులు ఎస్ఏ 1 పరీక్షలకు చదువుతూ పండుగను కూడా ఆనందంగా జరుపుకోవాలని, తమ పిల్లలను చెరువుల దగ్గర కాలువ దగ్గర పంపియకూడదని, సెలవుల్లో జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు




సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎపి చైర్మన్ శ్రీమతి సంగీత, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులకు చైర్మన్ 100 స్టీల్ ప్లేట్లను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సత్కరించడం జరిగింది.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు. పూల అలంకరణలతో మరియు ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బతుకమ్మలను ఊరేగిస్తూ మరియు సంప్రదాయ బద్ధంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి బతకమ్మలను అలంకరణ చేసి బతుకమ్మ సంబరాలు జరుపుకున్నామని ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సిఆర్పిలు మరియు ఒకేషనల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## హిందువుల పండుగలకు ఆర్టీసీ బస్సుల చార్జీలను పెంచడం సరైనది కాదు

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** హిందూ పండుగలు, జాతరల సమయంలోనే ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి హిందూ ప్రయాణికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదని నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పేట డిపో మేనేజర్ లావణ్య కు శనివారం వినతిపత్రం అందించారు. అంతకుముందు డిపో ప్రధాన గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. హిందువుల పండుగల సమయంలో చాలామంది ప్రయాణికులు స్వస్థలాలకు వస్తుంటారని అలాంటి సమయం చూసి బస్సు చార్జీలను పెంచడం ఎంతవరకు సమంజసమన్నారు. డీజిల్ రేటు పెరగకున్న ఉద్దేశపూర్వకంగా హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా బస్సు చార్జీలను పెంచడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బస్సు చార్జీలను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. గతంలో రాఖీ పండుగకు కూడా



ఉద్దేశపూర్వకంగా బస్సు చార్జీలో పెంచడం జరిగిందన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, రవి కుమార్ గౌడ్, ప్రవీణ్, వడ్ల శ్రావణ్, కృష్ణ, నరసింహ, చక్రి, శివకుమార్, రవి, శ్రీను, వెంకటేష్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘన ఘన నిర్వహించారు. పూలనే బతుకమ్మలుగా పేర్చి పూజించే అరుదైన అద్భుతమైన సాంప్రదాయ తెలంగాణ వాసుల సొత్తు మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ స్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో బతుకమ్మను వివిధ రకాల పూలతో తయారుచేసి బతుకమ్మకు వివిధ రకాల నైవేద్యాలు సమర్పించి బతుకమ్మ ఆటలు ఆడుతూ పాడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ గౌడ్, ఎం శివ ప్రసాద్, ఎం సువర్ణ, భాస్కర్, ఆంజనేయులు, సతీష్ కుమార్ గౌడ్, రాము, భాగ్యశ్రీ, అనుష, సునీత, రేణుక, తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలెం డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోనిపాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్-2,ఐక్యూఏసి విభాగాలు సంయుక్తంగా బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ సంబరాలను జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సంబరాలలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుప్పు,లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు,ఎన్ఎస్ఎస్ యూనిట్-1 అధికారి డాక్టర్ నాగరాజు,యూనిట్-2 అధికారి శివ దొడ్డ, అధ్యాపకులు డాక్టర్ రాధాకుమారి,డాక్టర్ స్వప్న, వెంకటేష్,నాగలింగం, ప్రవలిత, మనోజ్ కుమార్, యాదగిరి, మహేశ్వర్ జి, ప్రకాష్ బాబు, రాములు, సీనియర్ అసిస్టెంట్ కవిత,జూనియర్ అసిస్టెంట్లు కురుమయ్య, అక్బర్, రికార్డ్ అసిస్టెంట్ బాలస్వామి, కురుమయ్య, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు బతుకమ్మ సువివిధ రకాలపులతో అలంకరణ చేసి విద్యార్థులు బతుకమ్మ పాటలతో నృత్యాలు చేయడం జరిగింది. అనంతరం గ్రామ సమీపంలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి, ప్రధానోపాధ్యాయురాలు సుహార, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘన ఘన నిర్వహించారు. పూలనే బతుకమ్మలుగా పేర్చి పూజించే అరుదైన అద్భుతమైన సాంప్రదాయ తెలంగాణ వాసుల సొత్తు మండల కేంద్రంలోని శాంతినికేతన్ విద్యాలయం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో బతుకమ్మను వివిధ రకాల పూలతో తయారుచేసి బతుకమ్మకు వివిధ రకాల నైవేద్యాలు సమర్పించి బతుకమ్మ ఆటలు ఆడుతూ పాడుతూ ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప సభాష్టియన్ పాఠశాల కరస్పాండెంట్ సి సురేంద్ర రావు ఇంద్ర కుమార్ చింత పరిసరములు తిరుపతయ్య శ్రీను మహేష్ రమేష్ కల్పన శివలీల చంద్రావతి పద్మ సుప్ప పావని అతిర యామిని కావేరి మస్తానమ్మ నిర్మల తదితర ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన గ్లోబల్ అక్షరాభ్యాస్ పాఠశాలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కర్ణాకర్ విద్యార్థులచే బతుకమ్మ పాటలు పాడించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విద్యాశాఖ కార్యదర్శిలకు ఆహ్వానం





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో 16 అక్టోబర్, 2025 న జరిగే నాలుగవ స్నాతకోత్సవముకు పాల్గొనవలసిందిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను రాజ్ భవన్ లో కలసి పాలమూరు విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి ఆహ్వానించారు.రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి విద్యాశాఖ ఐ ఏ ఎస్ ఎం. హరిత కు పాలమూరు విశ్వవిద్యాలయము ఉపకులపతి ప్రొఫెసర్ జి న్ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయము పి రమేష్ బాబు ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. మధుసూదన్ రెడ్డి లు విజ్ఞప్తి చేశారు.

## శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ ఆసుపత్రిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి అస్వస్థకు గురై ఆస్పత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం స్థానిక నాయకులతో కలిసి ఆసుపత్రికి చేరుకొని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు, ఆయన వెంట నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, సంజీవ్ యాదవ్, గోరేటి శ్రీను, రాహుల్, చంద్రకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, ఆరిఫ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, తదితరులు ఉన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలి



**కోడేరు, మేజర్ న్యూస్:** సాంస్కృతిక కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ కే. రాఘవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో అలరింపజేశారు.

## బాలాజీ సింగ్ ఠాకూర్ కుటుంబాన్ని పరామర్శించిన ఉప్పల.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ లో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ తండ్రి రతన్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ శనివారం కల్వకుర్తిలోని బాలాసింగ్ నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు, అనంతరం రతన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్లు యడ్మ సత్యం, రాచోటి శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల్ నాయక్, శ్రీశైలం గౌడ్, జ్యోతయ్య, దారమోని గణేష్, వహీద్ గుమ్మకొండ రాజు, పూరి రమేష్, వట్టేపు కిషోర్, ఖాదర్, సాదిక్, సురేష్ గౌడ్, దేవయ్య, కృష్ణ, హనుమంతు నాయక్, తదితరులు ఉన్నారు.

## కడుకుంట్ల గ్రామంలో వీధి కుక్కల భయం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామంలో అధిక సంఖ్యలో వీధి కుక్కలు వీధులలో తిరగడంతో గ్రామ ప్రజలు భయపడుతున్నారు. గ్రామంలో ఎటు చూసినా కుక్కలు పిల్లలు వృద్దులు మహిళలు ఒంటరిగా తిరగాలంటే భయపడుతున్నారు కుక్కల బెడదను గ్రామంలో లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వీధి కుక్కలను తరలించి కుక్కల నుండి రక్షణ కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## లిటిల్‌బడ్స్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని లిటిల్‌బడ్స్ ఉన్నత పాఠశాలలో ఘనంగాదసరా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి ఎలక్షన్ ద్వారా ఎన్నుకోబడిన స్కూల్ లీడర్స్, గ్రూప్ లీడర్స్, క్లాస్ లీడర్స్‌కి సాషెస్, బ్యాడ్జ్‌లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో, పాటలతో బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం శుభసూచకమని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ నరసింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బతకమ్మ సంబరాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో బతుకమ్మను పూలతో అలంకరించి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విజయ ఉపాధ్యాయురాలు చెన్న పద్మ వీరమణ ప్రవీణ లక్ష్మీ మహేశ్వరి సునీత షబానా విద్యార్థులు పాల్గొన్నారు.

## ముద్దిగట్ల మొజర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో..
## ఎంఈఓ మంజులత, జి హెచ్ఎం వరప్రసాద్ రావు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** ముద్దిగట్ల మొజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు ప్రతితరగతి నుండి విద్యార్థినీ విద్యార్థులు బతుకమ్మలు తయారుచేసి గౌరమ్మను పూజించి సరస్వతి మాత విగ్రహాన్ని నూతన వస్త్రాలతో అలంకరించి మరియు పూలమాలంకరణ చేసి బతుకమ్మ సంబరాలు మొదలుపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్దమందడి మండల విద్యాధికారి మంజులత హాజరు కావడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థుల బతుకమ్మ ఆటపాటలలో పాల్గొనడం జరిగింది. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాదరావు మాట్లాడుతూ బతుకమ్మ గురించి, దసరా పండుగ ఏ విధంగా జరుపుకుంటాము మొదలైన విషయాలను తెలియజేయడం జరిగింది. దసరా సెలవులలో విద్యార్థులు పాఠశాలలో ఇచ్చిన ఇంటి పనిని పూర్తిచేసి బతుకమ్మ మరియు దసరా పండుగలను ఆనందంగా జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ హై స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం రోజున స్మార్ట్ హై స్కూల్ లో ఘనంగా దసరా మరియు బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగినది. విద్యార్థులు ప్రిన్సిపాల్ పాపయ్య సునీతా రెడ్డి తీరొక్క పూలతో బతుకమ్మను ఘనంగా అలంకరించి పూజించడం జరిగినది. విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ గొప్పతనాన్ని వివరిస్తు వివిధ రకాలైనటువంటి స్కిట్స్, బతుకమ్మ కోలాటాలు ఉపన్యాసాలు పాటల ఆటలతో పిల్లలు మరియు ఉపాధ్యాయులు కలిసి ఎంతో ఆనందంగా సంబరాలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర విద్య నికేతన్ పాఠశాలలో

**ఐజ మేజర్ న్యూస్ :** శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో నీ సహస్ర విద్యనికేతన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ సంబురాలను నిర్వహించుకున్నారు. పాఠశాల ఆవరణలో, బతుకమ్మ వేడుక నేపథ్యంలో పండగ వాతావరణం నెలకొంది అని ప్రిన్సిపాల్ అన్నారు. కరస్పాండెంట్ శివ నాగరాజు వైస్ ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ ముందుగా ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు అంటూ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు మన తెలంగాణ సంస్కృతి యొక్క పండుగ గొప్పతనాన్ని తెలిసేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులు, సునీత శ్వేత కీర్తి ప్రశాంతి లక్ష్మి,పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన

- ప్రజా పాలనలో అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రజాపాలన దినోత్సవంలో గ్రంథాలయ చైర్మన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ అవమాన పరిచినందుకు వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ ముందు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడ్డన్న కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి బీసీ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రంథాలయ చైర్మన్ మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ ను అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కూతురిని పిలవడానికి వెళ్లి తిరిగి రానిలోకాలకు



**రాజోలి మేజర్ న్యూస్:** రాజోలి మండల కేంద్రము లోని కుర్వ మల్లయ్య వ్యవసాయ కూలీ పని చేస్తు జీవనం సాగిస్తున్నాడు పండుగ సందర్భంగా హైదరాబాదులోని బుద్వేల్ లో నివసిస్తున్న కూతురిని తన ఇంటికి తీసుకురావడానికి వెళ్లే క్రమంలో శుక్రవారం రాజోలి నుండి హైదారాబాద్ వెళ్ళాడు ఈ క్రమంలో ఉందనగర్ రైల్వే స్టేషన్లో శుక్రవారం సాయంత్రం7గంటల సమయంలో రైలు దిగేసమయంలో అదుపు తప్పి రైలు ప్రమాదానికి గురయ్యాడు రైల్వే అధికారులకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు ఈ సంఘటన తెలిసి రాజోలి మండల కేంద్రము లొ విషాదఛాయలు అలుముకున్నాయి

## మాసశివరాత్రి సందర్భంగా శివయ్యకు ప్రత్యేకపూజలు



**రాజోలి మేజర్న్యూస్:** మండలకేంద్రంలో తుంగభద్ర నదిఒడ్డున వెలసిన నందిబండ శివాలయంలో శనివారం మాస శివరాత్రి కావడంతో భక్తులు స్వామి వారికి ప్రత్యేకపూజ పంచామృత అభిషేకంవిశేష పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పూజారి వినోద్ స్వామీ దేవాలయం ప్రత్యేకతను భక్తులకు వివరిస్తూ ఈ నండిబండ దేవాలయం చాలా పురాతన ఆలయం ఇక్కడ శివుడు నందితోపాటు స్వయంముగా బండకు వెలిశాడు అందుకే ఈ దేవాలయము నంది బండ దేవాలయము గా ప్రసిద్ది చెందినది అని అన్నారు గ్రామంలో ఉన్న యువకులు యొక్క కార్యముల్లో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి. - ఎంఈఓ సురేష్




**మల్దకల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు శనివారంతల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం(%ాటీ%) నువ్వు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడే వారి నుంచి ఆశించిన ఫలితాలు వస్తాయని , కావున తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థినీ విద్యార్థులలో పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటిదగ్గర విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబరిచేలా చదివించాలని,పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని కోరారు. అదేవిధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. పిల్లలు బడికి-పెద్దలు పనికి అనే నానుడిని పాటించాలని సూచించారు .%ూశా జంూణ ాూడీూ=% అనే నినాదం గల బ్యానర్ను ప్రదర్శించి తల్లిదండ్రులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,భాస్కర్ ,జాకీర్ హుస్సేన్,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి నోటిఫికేషన్స్ వేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు**




**తెలకపల్లి మేజర్న్యూస్:** రాష్ట్రప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికేషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మండల కమిటీ సమావేశం తెల్కపల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి ?4000/ నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగభృతి అనేపేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. గొప్ప గొప్ప ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పి దరఖాస్తులను స్వీకరించి జూన్ రెండవ తేదీనే లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నేటికీ ఏ ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు.ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్నిఅమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు నాగపూర్ మధు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు విజయ్ గౌడు మండల నాయకులు నందిపేట భాస్కర్ జగదీష్ బాబు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను ప్రతీ ఒక్క పాఠశాల పాటించాలి

**- యువసేన జిల్లా అధ్యక్షులు గంజాయి వెంకటేష్**



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సెలవు రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు పెట్టడం సరైనది కాదని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు ఒకే నిబంధనలు మాత్రమే ఉంటాయని యువసేన జిల్లా అధ్యక్షులు గంజాయి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాట మరియు సమాజం పట్ల సాంప్రదాయం పట్ల అవగాహన అవసరమని అన్నారు. సెలవు రోజుల్లో పాఠశాలలను పూర్తిగా మూసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని బంధాలను తూచా తప్పకుండా ప్రతి ఒక్క ప్రైవేట్ పాఠశాల యజమాన్యం పాటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేట్ పాఠశాలలకు నిబంధనలు ఒకే విధంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన సెలవు దినాలలో ఎలాంటి క్లాసులు జరగకుండా చూసే బాధ్యత జిల్లా మరియు మండల విద్యాధికారుల దేనిని గుర్తు చేశారు విద్యార్థులను గంటలకొద్దీ చదువులు పేరట మానసిక వత్తిడి గురి చేయరాదని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాట సమాజం పట్ల అవగాహన పండుగల పట్ల సంప్రదాయాలు పట్ల అవగాహన ఉండాలని అన్నారు చదువులు మాత్రమే జీవితంలో ముఖ్యం కాదని ప్రతిఒక్కరి పట్ల కుటుంబ సభ్యులపట్ల ప్రేమానురాగాలు తెలియాలంటే కచ్చితంగా ప్రశాంతమైనటువంటి వాతావరణంలో పిల్లలకు కల్పించాలన్నారు.నేటి సమాజంలో పసిపిల్లలను పాఠశాలల్లోనే జైల్లోకి నెట్టేసే విధంగా కుటుంబ సభ్యుల మధ్య బంధువుల మధ్య సమాజం పట్ల అవగాహన లేకుండా పెంచడం జరుగుతుందని అన్నారు. ఇది ముమ్మాటికి సరైంది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్య అధికారులు ఇక్కడ కూడా ప్రత్యేక క్లాసుల పేరిట ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మోదీ ప్రభుత్వాన్ని యువత నిలదీయాలి : డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బి.శివశంకర్



**అచ్చంపేట మేజర్ న్యూస్:** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ అచ్చంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రాష్ట్ర కమిటీ సభ్యులు వర్ద%శి% సైదులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతకి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో యువతని మోసం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా యువతరం మేలుకొని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని వారు యువతకు పిలుపునిచ్చారు. 2012లో 2.1 శాతం ఉన్న నిరుద్యోగం 2025 నాటికి సెవెన్ పాయింట్ వన్ శాతానికి పెరిగిందన్నారు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవలసిన కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్లకు మాత్రం 14.5 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిందని వారు విమర్శించారు. రైల్వే రంగం బిఎస్ఎన్ఎల్ మరియు వివిధ ప్రభుత్వ రంగ సంస్థలని ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలో ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిని కొనసాగిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటుపరం చేస్తూ ఎక్కడ నుండి నిరుద్యోగులకి అవకాశాలు చూపిస్తారని వారు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించకుండా రాష్ట్రం దేశాలు అభివృద్ధి చెందవని వారు విమర్శించారు రాష్ట్రంలో నిరుద్యోగులకి ఉపాధ అవకాశాలు కల్పిస్తూ పేపర్ పరిశ్రమలను స్థాపించి ఎక్కువ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని వారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలపై వ్యతిరేకతను నిరుద్యోగులు తిప్పి కొట్టారో అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా నిరుద్యోగులు తిరుగుబాటు చేస్తారని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు రంజిత్ కుమార్, మహేష్, కమిటీ సభ్యులు బుచ్చపతి, గోపాల్ రవి,చరణ్, నవీన్, మహేష్, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నరేందర్ ఆశయ సాధనకై ఉద్యమిస్తాం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కామ్రేడ్ నరేందర్ నిస్వార్థంగా నిజాయితీగా నిరాడంబరంగా తన జీవిత ప్రయాణాన్ని కొనసాగించారని, ఉద్యోగం ఉన్న సొంత ఇల్లు కూడా నిర్మాణంచేసుకోలేకపోయారని నిరంతరం ప్రజల కోసం పరితపించిన వ్యక్తి కామ్రేడ్ నరేందర్ అని, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ నాయక్ కొనియాడారు. నరేందర్ ఏ ఈగా పని చేస్తూ ఉన్న నిరంతరం పేద ప్రజలు కష్టజీవులు కార్మికుల సమస్యలు అధ్యయనం చేస్తూ ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇచ్చే వారని, ఈ దేశంలో పెట్టుబడిదారీ రాజ్యం, దోపిడీ వ్యవస్థ, అంతం కోసం ముందు నుంచి ప్రజాస్వామ్యం, నిరుపేదల రాజ్యం రావాలని, కలలుగనే వారని, కలలో ఆశయ సాధనకై ఈ ప్రాంతంలో పార్టీ ఉద్యమ విస్తరణ కోసం కృషి చేయాలని, అప్పుడే వారికి నిజమైనటువంటి నివాళి అర్పించిన వాళ్ళం అవుతామని వారు అన్నారు. పేదవాడికి రేషన్ కార్డ్స్, ఇండ్లు, భూమి, దక్కేవరకు వచ్చేవరకు ఉద్యమించాలని పేదలందరినీ ఐక్యం చేసి సంఘం ఏర్పాటు చేయాలని వారు అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు ఉన్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు ముందుకు వస్తున్నాయని అట్లాంటి రాజకీయాలను వెనక్కి నెట్టి నప్పుడే రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీని అమలు చేసే వరకు రాబోయే కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎం శంకర్ నాయక్, మల్లేష్,మండల కార్యదర్శి వర్దం సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్, ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్, విశాల్, చింటూ, సంతోష్, ఆర్టిసి నాయకులు మనోహర్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ కాన్సెప్ట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. బాల బాలికల ఆనంద ఉత్సాహాలతో బతుకమ్మ పండుగను సంబరంగా బతుకమ్మలు ఒక దగ్గర చేర్చి ,ఆటపాటలతో వేడుకలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి సంపూర్ణ సహకారం మరియు అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకను విజయవంతం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలను, విలువలను విద్యార్థుల్లో పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయుక్తం అవుతాయని, ఉపాధ్యాయులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలు తయారు చేసి బతుకమ్మ సంబురాలను నిర్వహించుకున్నారు. పాఠశాల ఆవరణలో, బతుకమ్మ వేడుక నేపథ్యంలో పండగ వాతావరణం నేలకొంది అని ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ అన్నారు. అనంతరం మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో విద్యార్థులు ,ఉపాధ్యాయురాలు అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు.చిన్నారి విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తి ,శ్రద్ధలతో పూజలు చేశారు.బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ బొడ్డెమ్మలు వేశారు.తెలంగాణ జానపద గీతాలతో బతుకమ్మ చుట్టూ ఉర్రూతలూగుతూ నాట్యం చేశారు. బతుకమ్మ జిల్లా ప్రజలకు ఆయువారోగ్యాలు,సుఖ సంతోషాలు ఇవ్వాలని,విద్యార్థులందరికీ చక్కగా చదువుకోవడానికి మార్గం చూపాలని బతుకమ్మకు ప్రార్థించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ సాయిలీల,పాఠశాల సభ్యులు రేఖ,ప్రిన్సిపాల్ బాలప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీనా, హెచ్.నర్సింహా,సురేందర్ గౌడ్,సునీల్ రెడ్డి,రాహుల్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని చేగుంట క్షీర లింగేశ్వరస్వామి అప్పర్ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉపాధ్యాయులతో కలిసి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేపట్టి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆనంతరం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మల చుట్టూ నృత్యాలతో ఉత్సాహం ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు రమేష్, జయశ్రీ,విశాల,భారతి, విద్యార్థులు, తదితరులుపాల్గొన్నారు.

## బావిలో దూకి వ్యక్తి మృతి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం, కంచుపాడు గ్రామానికి చెందిన బోయ చిన్న చిన్నయ్య అలియాస్ చిన్న గిడ్డన్న వయసు 62 సంవత్సరాలు పీర్ల పండుగకు పీర్ల ఎత్తుకొని అదే గ్రామంలోని పెద్దబావిలో వేసేవాడు అప్పుడప్పుడు మద్యం తాగి నాకు తుర్క దేవుడు వచ్చాడని అరుస్తూ ఊగుతూ పెద్ద బావి దగ్గరికి వెళ్లి నీటిలో మునిగి బయటకు వచ్చేవాడు అదే క్రమంలో శుక్రవారం రాత్రి అందాజా 8:30 గంటలకు మద్యం తాగి చిన్న గిడ్డన్న దేవుడు వచ్చాడని గట్టిగా అరుస్తూ బావి దగ్గరికి వెళ్లి దూకడానికి ప్రయత్నించగా పక్కనే హోటల్ దగ్గర కూర్చున్న బోయ వేణుగోపాల్ వచ్చి అతన్ని పక్కకు తీసుకొని వెళ్లగా చిన్న గిడ్డన్న వినకుండా వేణుగోపాల్ని పక్కకు నెట్టి బావిలోకి దూకాడు. ఇటి విషయం తన కుమారునికి తెలియజేయగా గ్రామస్తులతో కలిసి వెలికి తీయగా అప్పటికే చనిపోయాడని, తన తండ్రి మరణం లో ఎవరికి ఎలాంటి అనుమానం లేదని మద్య%శీ% మత్తులో దేవుడు వచ్చాడని బావిలో దూకి ప్రమాదవశాత్తు చనిపోయాడని కుమారుడు ఇచ్చిన దరఖాస్తు పై ఉండవెల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## షోరూం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గద్వాల మహీంద్ర షోరూమ్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఎర్రవల్లి గ్రామానికి చెందిన బాధితుడు దాసరి బీసన్నకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. మహేంద్ర షో రూమ్ లో వాహనాన్ని కొనుగోలు చేసి వారం గడవకముందే ప్రమాదంలో మూడు చేతి వేళ్ళుకోల్పోయి న్యాయం కావాలని మహీంద్ర షోరూమ్ ముందు 10రోజులుగా చేస్తున్న ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. ఈసందర్భంగా మహీంద్ర షోరూం లో వాహనం తీసుకోని అది సారిగ్గా లేదు దీన్ని నడిపితే ప్రమాదం ఉందని ఎన్ని సార్లు మొరపెట్టుకున్న వేరే వాహనం ఇవ్వకుండా చాలా నిర్లక్ష్యం వహించడం జరిగిందన్నారు. స్టీరింగ్ ప్రాబ్లమ్స్ తో ప్రమాదం చోటుచేసుకుందని దీంతో చెయ్యి ఫ్యాక్చర్ అయ్యి మూడు వేళ్ళు పోవడంతో బతుకు దెరువు ప్రమాదంలో పడిందన్నారు. దీనికి కారణమైన గద్వాల షోరూం ఆనాటి నుండి నేటి వరకు స్పందించడం లేదని 10రోజులుగా న్యాయం కోసం ఆందోళన చేసినా స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. షోరూం యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీఫ్ రాష్ట్ర కోశాధికారి ప్రభాకర్, సి.ఎల్.సి అధ్యక్షులు సుభాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆశన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,సిపిఐ నాయకులు ప్రజాసంఘాల నాయకులు బిసన్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జోగులాంబ అర్చకులపై వేసిన సస్పెన్షన్ ను కొట్టేసిన హైకోర్టు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అర్చకులపై వేసిన సస్పెన్షన్ ను తాజాగా హైకోర్టు కొట్టివేసింది. దేవాదాయ శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఒక రాజకీయ నాయకుడి పెళ్లిలో వేద ఆశీర్వచనం చేశారని జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో పనిచేస్తున్న ముగ్గురు అర్చకులపై సస్పెన్షన్ వేటు వేశారు. సస్పెన్షన్ ను సవాల్ చేస్తూ ఈవో అనుమతితోనే మేము పెళ్లికి వెళ్ళామని సదరు అర్చకులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన హైకోర్టు ఆ సస్పెన్షన్ చెల్లదని తాజాగా తీర్పు ఇచ్చింది. సదరు అర్చకులు ఆదివారం నుంచి విధులకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీ జ్ఞానసంగమ స్కూల్ లో పూల పండుగ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో శనివారం తీరొక్క పూల పండుగ సంబురంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో తయారు చేసి పూజలు నిర్వహించారు. ఆనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ చుట్టూరా ఆడిపాడారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని ప్రాముఖ్యతను వివరించారు. ఆనంతరం సమీపంలోని కృష్ణ నదిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శీలా, మంజునాథ్,వెంకట్ రెడ్డి,భీమ్ ,తాయప్ప, జయశ్రీ,అంబికా,భాగ్య, పార్వతి,అప్సాన, శ్రీదేవి,ఈశ్వరీ,సుకన్య,పూజ, విష్ణు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**మరికల్ మేజర్ న్యూస్:** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మరికల మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మక్తల్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ (33) ముదిరాజ్ జడ్చర్ల పోలేపల్లి దగ్గర అరబిందో ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా సొంత గ్రామమైన చిట్యాలకు వచ్చాడు. పుట్టినరోజు వేడుకలు ముగించుకొని తిరిగి తన ద్విచక్ర వాహనంపై వెళు తుండగా శనివారం ఉదయం 03.15 గంటలకు మరికల్ మండలం పెద్ద చింతకుంట పరిధి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడం వల్ల అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ట్రైనింగ్ ఎస్సై మహేశ్వరి తెలిపారు.

## కళాశాలలోని ప్రతి విద్యార్థులు స్నేహభావంతో మెలగాలి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు.ఎంతో సంబరంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ ,ధన్వాడ మండల ఎంఈఓబిగాయత్రి ,ధన్వాడ మండల ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్ ధన్వాడ మండల సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మరియు కళాశాల బోధన ,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు విరాళం అందజేసిన ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పెద్దచింతకుంట గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్.సూర్యమోహన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు 20 వేల రూపాయలను విరాళం అవేశారు. ఈ సందర్భంగా సూర్యమోహన్ రెడ్డి మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్సవాలను అంగరంగ, వైభవంగా నిర్వహించాలని కమిటీ సభ్యులను సూచించారు.ఈ నవరాత్రుల్లో భాగంగా వివిధ రకాల సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి ఆ కార్యక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులకు సహకరించినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



**కోస్గి మేజర్ న్యూస్:** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తప్పవని మండల విద్యాధికారి శంకర్ నాయక్ హెచ్చరించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నియమాలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధికారిక సెలవులను పట్టించుకోకుండా ఇస్తారాజ్యాంగా వ్యవహరిస్తున్న తీరు తమ దృష్టి కి వచ్చిందని అన్నారు.మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు రెండవ శనివారం,సెలవు దినాలలో ఉపాద్యాయులు, సిబ్బందిని పాఠశాలలకు రావాలని ఆదేశించడం సరైనది కాదని అన్నారు.అదే విదంగా అధికారిక సెలవు రోజుల్లో పాఠశాలలు తెరిచి వారిచే పని చేయిస్తున్నారని నా దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. సెలవు దినాలలో సిబ్బంది తో పని చేయించినట్లు మా దృష్టికి వస్తే శాఖ పరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్21 నుండి అక్టోబర్3 వరకు అధికారిక సెలవు రోజులలో ఎవరు కూడా పాఠశాలను తెరిచి ఉంచారదని ఆయన తెలిపారు.

## మక్తల్ నూతన పెన్షనర్స్ సంఘం అధ్యక్షునిగా బి.గోపాలం ఎన్నిక



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో నూతన పెన్షనర్స్ సంఘాన్ని ,ఎన్నికల అధికారిగా సూర్యప్రకాష్, పరిశీలకునిగా సయ్యద్ మూలాన వ్యవహరించి 2025 2028 కి కొత్త బాడిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .వీరందరిచే ఎన్నికల అధికారైన సూర్య ప్రకాష్ వారి ద్వారా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .నూతన మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడిగా బి.గోపాలం, అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కిష్టయ్య గౌడ్ ,ఉపాధ్యక్షులుగా అరుణ, బి.నర్సయ్య, జి.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.భాస్కర్, కార్యదర్శులుగా సుజాత ,జై. మల్లికార్జున్, కోశాధికారిగా సిద్ధి లింగయ్య, నిర్వహణ కార్యదర్శిలుగా టి. కృష్ణయ్య, జి. ఎల్లప్ప, జి .సురేందర్, సంయుక్త కార్యదర్శిలుగా జి. సురేందర్, జై. బసవరాజ్, బి. నాగిరెడ్డి, పబ్లిక్ సిటీ సెక్రటరీగా విద్యావతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరందరూ 2025- 2028 మూడు సంవత్సరాలు నూతన మక్తల్ పెన్షనర్స్ సంఘం బాధ్యులుగా వ్యవహరిస్తారు. మక్తల్ పెన్షనర్స్ సంఘం ను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు గౌరవ సభ్యులందరికీ అధ్యక్షుడు బి. గోపాలం ,ప్రధాన కార్యదర్శి బి.భాస్కర్ అందరికీ ధన్యవాదములు తెలిపారు.

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మరికల్ భాజపా నాయకులు



**మరికల్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కె.సత్య యాదవ్ ని వారి స్వగృహం లో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షుడు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల లక్ష్యసాధనకై అడుగులు వేయాలి



**కోస్గి మేజర్‌న్యూస్:** విద్యార్థుల లక్ష్యసాధనకై అడుగులు వేయాలని ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాబాయి అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశములో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల నాణ్యమైన విద్యతోపాటు సృజనాత్మకతను పెంపొందించాలని, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు తో పాటు తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని అన్నారు.దసరా సెలవులలో విద్యార్థులు సెల్‌ఫోన్లు వాడకుండా చూడలిస్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ఈ సందర్భంగా మైనార్టీ మాత పెద్ద మమ్మద్ మౌలానా మాట్లాడుతూ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో మాతృభాషలో విద్యాబోధన చేయించినట్లయితే ఉన్నత స్థానాలు చేరుకోగలుగుతారని తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి రాష్ట్ర స్థాయిలో మరియు ఉమ్మడి జిల్లా స్థాయిలో పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరుస్తున్నారని అన్నారు. ఇదే విధంగా పాఠశాలలో మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులను, తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశములో పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రేపు బాలుర జూనియర్ కళాశాలలో దసరా ఉత్సవాలు

### - దసరా ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు బెక్కరి అనిత



**పాలమూరు మేజర్ న్యూస్:** దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రేపు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత తెలిపారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక సుశ్రుత ప్రజా వైద్యశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఉత్సవాల్లో మహిళలు విద్యార్థినీలు బతుకమ్మ, జానపద నృత్యాలు ,వెస్ట్రన్ డాన్స్, కోలాటం ప్రదర్శనలు ఇస్తారన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరిగే కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు బెక్కం జనార్దన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీ.కురుమూర్తి, సహాయ కార్యదర్శి ప్రశాంత్ పాల్గొన్నారు.

### దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం

### - సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు



**పాలమూరు మేజర్ న్యూస్:** దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు అన్నారు. శనివారం స్థానిక టీచర్స్ కాలనీలోని రామాలయంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్ ఫోరం కార్యవర్గ సమావేశంలో ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోక్షగుండం విశ్వేశ్వరయ్య ను నేటి ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకొని నూతన ఆవిష్కరణలతో కూడిన, సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ, కీలకమైన ఆనకట్టలు, రోడ్లు, భవనాలు వంటి మౌలిక సదుపాయాల నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. అనంతరం పలువురు ఇంజనీర్లను ఫోరం సభ్యులు శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజసింహుడు, ప్రధాన కార్యదర్శి నస్పుంటి నాగభూషణం, కోటిరెడ్డి, గంగాధర్, అశోక్, కృష్ణుడు,జి.నాగభూషణం, లక్ష్మణ్ గౌడ్, రాములు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో... ఊరెళ్తున్నారా..? జరభద్రం. అంటున్న ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవు లుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండా లని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిజిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. 'దసరా పండగ దృష్ట్యా చోరీల నియం త్రణకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో వీధు ల్లో గస్తీలు నిర్విరామంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముందస్తు దొంగతనాల నిర్మూ లన కొరకు క్రైమ్ పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయ డం జరుగుతుందన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలని గమనిస్తూ ఉండాలి అని చెరు వులు, బావులు , కుంటాల దగరకు వెళ్లకుండా చూసుకో వాలని సూచించారు.దసరాకి ఊరెళ్లే వారికి పలు సూచన లు చేశారు.నారాయణపేట లో ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని,ఊరు వెళ్తు న్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనిం చాలని చెప్పాలని,విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదని,ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణ లోనే పార్కింగ్ చేయాలనీ, రోడ్లపై నిలుపరాదని తెలిపారు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమ తోపాటే తీసుకెళ్లాలని, ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని,గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలనీ అన్నారు.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పా లని,ఆరుబయట వాహనా లకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలని,వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పా టు చేసుకోవాలని తెలిపారు. ఇంట్లో బంగారు నగలు, నగ దు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసు కెళ్లాలని,బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టు కోవాలని, బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారని తెలిపారు. అనుమానిత వ్యక్తుల కద లికలను గమనించి పోలీసు లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమా చారం అందించాలని,దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబ ర్‌ను సంబంధిత పోలీసు స్టేష న్ అధికారులకు తెలపాల పాలని దీంతో వారి వివరా లను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాల నీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలని. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా నారాయణపేట పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## క్రీడాకారులను సన్మానించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం ఆధ్వర్యంలో శనివారం షూటింగ్ బాల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా నుండి జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న 50 మంది షూటింగ్ బాల్ క్రీడాకారులను పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో శాలువా, మెమెంటో, మెడల్ అందజేసి బి గోపాలం ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ... జాతీయస్థాయిలో పాల్గొన్న బాల బాలికలు భవిష్యత్తులో జాతీయస్థాయిలో వారు పొందిన సర్టిఫికెట్స్ పై చదువుల కొరకు, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాల కొరకు ఉపయోగపడతాయని, తల్లిదండ్రులు బాల బాలికలను క్రీడల వైపు మళ్ళించాలని, క్రీడల వలన సమాజంలో గౌరవము ,సంపూర్ణ ఆరోగ్యము, మానసిక ఉల్లాసము, బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు.రాబోవు రోజుల్లో బాలబాలికలందరూ జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, పి ఈ టి స్వప్న, అనిత, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి ఆర్. స్వప్న, గోల్డ్ మెడల్స్ సాధించిన అనూష, దివ్య, ప్రవీణ, విద్య శ్రీ, పరిసరాములు, వెంకటేష్, రమేష్, త్రివేణి, శిరీష, శ్రీజ, నర్మదా, జ్యోతి, అంబిక, రాజేష్, రాధమ్మ ,తల్లిదండ్రులు, సంతోష, ఆంజనేయులు, యాదగిరి, నరేందర్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సాందీప పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** చిన్నచింతకుంట మండల కేంద్రంలో గల సాందీప పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాన్ని అంటాయి. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి, తీరొక్కపూలు తెచ్చి బతుకమ్మను పేర్చి, భక్తిశ్రద్ధలతో పూజ చేసి, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాటలు పాడుతు నృత్యాలు చేశారు. విద్యార్థులు చక్కటి కోలాటం వేస్తూ చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలు కూడా తెలియజేయాలనే ఉద్దేశంతో తమ పాఠశాల ఆవరణంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే మన ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది అన్నారు. అప్పుడే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలియజేశారు. తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయినిలు గౌరమ్మని తలపై మోస్తూ, ఊరేగిస్తూ గంగమ్మ ఒడిలోకి చేర్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సుధాకర్, నవీన్, రేవతి, కవిత, రాగిణి, శ్రీలత, ఫాతిమా, మేఘన, మహేజాబీన్ బేగం,సునీత, మసుధ, రేఖ,విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా 20వ దసర శరన్నవరాత్రి ఉత్సవాలు

### - తాహసిల్దార్‌ను ఆహ్వానించిన యువకులు



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుండి వచ్చేనెల 2 వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన, కలశపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, అలాగే ఈనెల 29 న సోమవారం రోజు తెలంగాణ రాష్ట్రంలోనే అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం లాగే అమ్మవారి తెప్పోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వాసవి ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.ఈ ఉత్సవాలలో ప్రతిరోజు ప్రజలందరి సహాయ సహకారాలతో 20వ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పట్టణ పుర ప్రముఖులు,ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని విజయవంతం చేయాలని ఆలయ అధ్యక్షుడు కట్ట సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండల తాహసిల్దార్ సతీష్ కుమార్ ని ఆర్యవైశ్య యువకులు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు కొత్త సుజిత్, మనసాని కిరణ్, వడ్వాట్ వెంకటేష్, మేడిశెట్టి పవన్ కుమార్, మనసాని రంజిత్, తిరుపాల్, గురు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని రెనివట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారము ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.అన్ని తరగతుల విద్యార్థినిలు తీరొక్క పువ్వులను తీసుకొచ్చి బతుకమ్మలను అందంగా పేర్చి వాటిపై పసుపుతో గౌరమ్మలను ఉంచి భక్తి శ్రద్ధలతో పూజించి తదుపరి బతుకమ్మ ఆటలను ఆడటం జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ కేవలం మనకు అందుబాటులో ఉండే పువ్వులతో అందంగా బతుకమ్మలను అమర్చడం వాటిని భక్తిశ్రద్ధలతో పూజించి తదుపరి వాటిని సమీపంలోని చెరువులలో వదలడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరయ్య,బాలరాజ్,బ్రహ్మయ్య, సాయికుమార్, భాను ప్రకాష్,రాజేష్,సలాఉద్దీన్, దేవమ్మ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగు పూలతో బతుకమ్మను తయారు చేసి అధ్యాపకులు విద్యార్థులు పాటలతో నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరిచంద్ర, తిరుపతి, జాంగీర్, రమేష్, మహేష్, లక్ష్మీ కాంత్ రెడ్డి, నర్సోజి, లింగప్ప, బాలరాజ్, సులోచన, రాజేశ్వరి, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**కోస్గి మేజర్ న్యూస్:** నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం కోస్గి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి సద్దుల బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటేశ్వరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థినిలు కలిసి రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అలంకరించి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిక వైభవానికి చిహ్నంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రాజేందర్ రావ్, ప్రశాంతి, గీతా లక్ష్మీ, శశిరేఖ, సవిత, అలివేలమ్మ, వసంత, కళ్యాణి, లక్ష్మీ, సునీత, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పిఎంశ్రీ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం గురునాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గుంటపువ్వు, బంతి, తుమ్మెద, గులాబి, చామంతి వంటి పూలతో బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా హెచ్ఎం గురునాథ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య దైవం బతుకమ్మ పండుగ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిందని, ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, గోపాల్, శిరీష, వసుంధర, అనిల్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.





**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత,ప్రాథమికోన్నత,ప్రాథమిక,ప్రైవేటు పాఠశాలల్లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పూలతో బతుకమ్మలను అందంగా తయారు చేసి. పాఠశాల ఆవరణంలో,మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బతుకమ్మలను పేర్చి కోలాటంతో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**పాలమూరు మేజర్ న్యూస్:** స్థానిక వెంకటేశ్వర కాలనీలోని హమ్మింగ్ బర్డ్స్ పాఠశాలలో శనివారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులు కోలాటం, బతుకమ్మ ఆడుతూ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నవీన్, ప్రిన్సిపల్ తేజోమయి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విఠ్లాపూర్ ,దామరగిద్ద మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం డీజే పాటలతో ఉత్సాహంగా సందడి చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు ,యువకులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** బతుకమ్మ పండుగ పురస్కరించుకొని శనివారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్ ఆధ్వర్యంలో తీరొక్క పూల పండుగ వైభవం నిర్వహించారు. చిన్నారి విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో భక్తి శ్రద్ధలతో పూలను పేర్చి బతుకమ్మలను తయారుచేసి పూజించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ శేఖర్, ఉపాధ్యాయులు భారతి, రవికుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరిష,సోఫీ,శివమ్మ,భోజన నిర్వాహకులు పద్మమ్మ, నర్సమ్మ, హాఫీజా, విద్యార్థులు తల్లిదండ్రులు లక్ష్మీ, వెంకటమ్మ, పార్వతమ్మ ,అనంతమ్మ,సుజాత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం బతుకమ్మ పూల పండుగ ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మలను భక్తి శ్రద్ధలతో అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో బతుకమ్మల చుట్టు విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఆడిపాడారు. అనంతరం ఊర చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మురళీధర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బదిలీ సన్మానోత్సవం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దొడ్డి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన పి.రాఘవేంద్ర ఎస్ఏ ప్రమోషన్ పొంది బదిలీపై వెళ్లిన సందర్భంగా పాఠశాల బృందం, గ్రామస్తులు శనివారం సన్మాన అభినందన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుడు రాఘవేంద్ర ను పూల మధ్యన ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ నిబద్ధత , అంకిత భావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత, కార్యదక్షతతో విధులు నిర్వర్తించి ఎందరో విద్యార్థులకు బంగారు బాటలు వేశారని మున్ముందు ఉత్తమ సేవలను అందించాలని వారు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు రాఘవేంద్రను పాఠశాల బృందం,అఖిల పక్ష నాయకులు, గ్రామస్తులు, యువకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్, శివాజీ దాక్యానాయక్, మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, శ్రీనివాసులు, అశోక్, మహదేవ్,ఆనంద్, గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత: మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజు కోయిల్ కొండ నుండి మద్దూరు కి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి మద్దూరు మండల శివారులో ఇసుక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా. దుప్పటి గట్టు గ్రామానికి చెందిన టిప్పర్ నంబర్.టీస్ 06 యుసి 0691 యజమాని డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# అంబేద్కర్ కళాభవన ప్రాంగణం లో ఉర్దూగర్ నిర్మాణం వద్దని వినతి



**పాలమూరు మేజర్ న్యూస్:** అన్ని రకాల కార్యక్రమాలకు ఆమోదయోగ్యమైన అంబేద్కర్ కళాభవనం ప్రాంగణంలో ఉర్దూగర్ నిర్మాణాన్ని చేపట్టకుండా చూడాలని అంబేద్కర్ కళాభవనం పరిరక్షణ కమిటీ జే ఏ సీ ఆధ్వర్యంలో శనివారం వారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ మారేపల్లి సురేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.కళాభావనం ఆవరణలో ఉర్దూఘర్ నిర్మాణం చేపట్టడం వల్ల పలు రకాల సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, ఉర్దూ ఘర్ ఒక్కటే కాదు భవిష్యత్తులో ఇతర ఏవైనా మతపరమైన నిర్మాణాలను చేపట్టవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో డాక్టర్ అంబేద్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, కన్వీనర్ పాతూరి రమేష్, కో కన్వీనర్ ఎర్ర నరసింహ, బిసి ముదిరాజు నాయకులు మురళి, దళిత నాయకుడు సంజీవ్ పాల్గొన్నారు.

## ఊట్కూర్ మహిళా సమైక్య సన్మానం: నిర్మలకు ఘన వీడ్కోలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని మహిళా సమైక్య సభ్యులు సుదీర్ఘకాలం సేవలందించిన ఐకెపి ఎపిఎం నిర్మలను మహమ్మదాబాద్ మండలానికి బదిలీ కావడం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆమెతో పాటు మరో నలుగురు సీసీలను కూడా ఘనంగా వీడ్కోలు పలికారు. సభ్యులు, "మండల మహిళా సమైక్య అభివృద్ధికి చేసిన కృషి సమైక్యానికి జిల్లా స్థాయిలో మంచి పేరు తెచ్చింది" అని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు నిర్మలతో పాటు పనిచేసిన సీనియర్ సీసీల సేవలను గుర్తుచేసి, వారి కృషికి ఘన సత్కారం ప్రకటించారు. సన్మాన కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు శివలీల, అనిత పాల్గొన్నారు. కార్యక్రమాన్ని పలు మహిళా నాయకులు, స్థానికులూ నిర్మల సేవలను ప్రశంసిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలనే శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా పాలనలో ప్రోటోకాల్ రగడ

**- అడిషనల్ కలెక్టర్ సీసీ సీనియర్ అసిస్టెంట్ మరియు కె.టి.దొడ్డి కానిస్టేబుల్ సస్పెండ్**
**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్,జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాసరావు**

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** సెప్టెంబర్ 17వ తారీఖున జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రోటోకాల్ వివాదంలో అదనపు కలెక్టర్ సీసీ సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర గౌడ్‌ను సస్పెండ్ చేస్తూ శనివారం జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే ప్రోటోకాల్ వ్యవహారంలో ప్రజా ప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తించినందుకు కె.టి.దొడ్డి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కె.మల్లేష్‌ను బాధ్యుడిని చేస్తూ జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాసరావు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రోటోకాల్ వ్యవహారంలో మరి కొంత మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## అదనపు తరగతి గదుల ప్రారంభం



**మాగనూర్ మేజర్‌న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 అదనపు తరగతి గదులను మండల ఎంఈఓ మురళీధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ రిబ్బన్‌కట్‌చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ సర్కార్ బడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో వారికి సదుపాయాలు మెరుగుపరిచే విధంగా పాఠశాల సమగ్ర శిక్ష అభియాన్ నుంచి రూ.22 లక్షల వ్యయంతో రెండు తరగతి గదుల అదనపు భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తుందని మౌలిక వసతులు, సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగించు కోవాలన్నారు. విద్యార్థులు ఏకగ్రాతతో చదువుపై శ్రద్ధ వహించి మంచి ఫలితాలతో ఉత్తీర్ణ సాధించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఇందిరమ్మ, మాజీ సర్పంచ్ రాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్, సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మన్న, సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, ముష్టి లక్ష్మన్న, అశోక్ గౌడ్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** యన్మన్ గండ్లలో గల కళాశాల బాలికల వసతి గృహాన్ని మండల తహసిల్దార్ శ్రీనివాస్ శనివారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు దసరా సెలవులు ఇచ్చారని, ఈ సెలవుల సందర్భంగా హాస్టల్లో ఉన్న భవన సమస్యలకు మరమ్మత్తులు చేయించుకోవాలని హాస్టల్ వార్డెన్ భారతికిని ఆదేశించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శనివారం పంపిణీ చేశారు ఎమ్మెల్యే మెగా రెడ్డి ద్వారా వచ్చిన చెక్కులను బోడోల్లా వెంకటయ్య 37,000 బత్తుల నరసింహ 32000వెంగళయపల్లి బాలరాజుకు 32000 చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు శివన్న శేఖర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్ కేతపల్లి వెంకటయ్య బాలయ్య నాయకుల గొల్ల పుల్లయ్య కొంకలి కృష్ణయ్య గజ్జల శ్రీశైలం శ్రీరాములు శాంతయ్య తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు గుర్తుంచుకునేలా విద్యార్థులు ఎదగాలి

**- విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరం**
**- వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**
**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**








**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు గుర్తుంచుకునేలా విద్యార్థులు ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, విద్యార్థులు ఎమ్మెల్యేకు కరచల ధ్వనులతో స్వాగతం పలికారు, కళాశాల ప్రిన్సిపల్ శర్వాణి పుష్పగుచ్చం అందజేసి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు, సరస్వతి మాతకు జ్యోతి ప్రజ్వలన చేశారు, ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు, విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, శ్రద్ధగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు, కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు, ఆర్థిక ఇబ్బందులు తొలగాలంటే విద్య ఎంతో అవసరం అన్నారు, విద్య వ్యవస్థ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ప్రతిఒక్కరూ ఏకాగ్రతతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుట్టిందని ప్రతి విద్యార్థి ఒకే చోట చదువుకునే అవకాశం ఉంటుందన్నారు, అదేవిధంగా 10 కోట్లతో కల్వకుర్తిలో రెండు ఎకరాలలో స్కిల్ సెంటర్ ఒక సంవత్సరంలో అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కళాశాల ప్రిన్సిపాల్ శర్వాణి శాలువా,మెమెంటోతో సత్కరించారు, అదేవిధంగా కమిషనర్ మహమ్మద్ షేక్, స్థానిక నాయకులను శాలువతో మెమొంటో లతో సత్కరించారు, అనంతరం ఎమ్మెల్యే బతుకమ్మ ఎత్తుకొని, విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేశారు, విద్యార్థులు నృత్యాలు చేసి అందరిని అలరించారు, అదేవిధంగా ఎమ్మెల్యే కళాశాలలో సంపంక్తి భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో కమిషనర్ మహమ్మద్ షేక్, కళాశాల ప్రిన్సిపల్ శర్వాణి, సి సి వాణి, నాయకులు ఆనంద్ కుమార్. విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సంజీవ్ యాదవ్, రమ కాంత్ రెడ్డి, చంద్ర కాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాహుల్, గోరటి శ్రీనివాసులు, అబ్దుల్ సమీ, రేష్మ బేగం, రెహానా బేగం, పాండురంగ రెడ్డి, నాని యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బతుకమ్మను ఎత్తిన మండల విద్యాశాఖాధికారి : ఎస్ కృష్ణారెడ్డి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మొగల్‌మద్క గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో జిహెచ్ఎం/ఎంఈఓ ఎస్.కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో దసరా సెలవుల సందర్భంగా విద్యార్థులచే బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థి శ్రద్ధగా చదువుకోవాలని, అదే గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు కష్టపడి చదివి నేడు డాక్టర్ కాబోతున్నారని తెలిపారు. అలాగే ప్రతి క్లాస్ టీచర్ పెట్టించిన హెూమ్ వర్క్ ను విద్యార్థులు దసరా సెలవులలో అటుఇటు తిరగకుండా ఇంటి దగ్గరే ఉండి రాసి, చదువుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ మహిపాల్, ఎస్బీఐ మొగల్మడక బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం నవశ్రీ, భాగ్యమ్మ, బనదయ్య, శశిధర్, అంజిలయ్య, ప్రకాష్, మోహన్ రెడ్డి, వెంకట్ నాయక్, అంజిలప్ప, మల్లిఖార్జున్, వేణుగోపాల్, బీరప్ప, అబ్దుల్ హై, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకెళ్లాలి : అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం



**పాలమూరు మేజర్ న్యూస్:** కోర్టుకు సంబంధించిన కేసులు త్వరిత గతిన పరిష్కరించేందుకు సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అదనపు ఎస్పి ఎన్.బీ. రత్నం సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో కోర్ట్ డ్యూటీ అధికారులు, కోర్ట్ లైజన్ అధికారులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. కోర్టు సంబంధిత కేసులు సమయానికి ఇవ్వడం ప్ర కర్తవ్యమని,సాక్షులను కోర్టుకు హాజరు పరచడంలో నిర్లక్ష్యం తగదన్నారు.పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సమావేశంలో డీఎస్పీ లు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, సీఐ ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ, కోర్ట్ లైజన్, కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757